స్థాపితము 1925 రిజిష్టర్ నెం ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 179 :: హైదరాబాద్, శనివారము 8 - 7 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

101457

'కింగ్‌కోఠి' చరిత్ర: నిజాం వివరణ

హైదరాబాద్, జులై 7

ప్రస్తుత నిజామాబాదు జిల్లా ఇప్పుడు నిజాం నివసిస్తున్న కింగ్‌కోఠీ అందులోఉన్న ఫర్నిచర్ తోసహా నిజాం వైద్యశాలల్లోని జమేదార్ కమాల్ ఖాన్ అను వారి వద్ద 2.5 లక్షలకు కొన్నాడట: అందుకని భవనాలమీద, ఫర్నిచర్ మీద "కె.కె" అను అక్షరాలున్నాయని ఆ అక్షరాలకు సరిపడేట్లు దాన్ని ఆతర్వాత "కింగ్‌కోఠీ" అని పిల్వడం ప్రారంభించారని తెలుస్తున్న వి. కింగ్‌కోఠీని సచివాలయంగా చేయాలన్న ఒక సూచన కేవలం బుట్టదాఖలుచేయదగినదని వ్యాఖ్యానిస్తూ నిజామ్ నవాబు యీఅంశాలతో ఒక ఉర్దూ పత్రికలో వ్రాశారు.

ఫార్మోజాతోపాటు చైనాకు సమితి సభ్యత్వం

అమెరికా ఒక ప్రతిపాదనను పరిశీలిస్తున్నదట

వాషింగ్‌టన్, జులై 7

విశ్వరాజ్య సమితిలో కమ్యూనిస్టు చైనాకు సభ్యత్వం లభింపజేసే ఒక ప్రతిపాదనను అమెరికా ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు అమెరికా ప్రభుత్వం గతరాత్రి ధ్రువపరిచింది.

ఈప్రతిపాదన ప్రకారము సమితిలో క్యుమింగ్ టాంగ్ చైనా సభ్యత్వం కూడా ఉంటుంది. అలాగే భద్రతామండలిలోని శాశ్వత సభ్యత్వంకూడా దానికి గిలువగలదట.

వివిధ సంక్షేమ పథకాల విజయానికి స్వయంసహాయదృక్పథం

ప్రధాని చే కేరళకు 50 వేలు విరాళం

వరదపరిస్థితి పరిశీలనకు వచ్చేవారం కేంద్ర ఇరిగేషన్ శాఖమంత్రుల ఆగమనం

త్రివేంద్రం, జులై 7

అయిదు దినాల సంతత ధారాపాతం తర్వాత నేడు కేరళలో వరదలుకొద్దిగా తగ్గుముఖంపట్టినట్లు వార్తలు చేరుతున్నాయి. ప్రధాని శ్రీ నెహ్రూ యీవేళ వరదసహాయతానిధి నుండి 50 వేల రూపాయలకు చెక్కును కేరళ ముఖ్యమంత్రికి పంపారు.

కేరళలో వరదలు తగ్గుముఖం పడుతున్న యీ జులై 4 నుండి నీట మునిగిపోయి పని నిలిపివేయబడిన రెయిల్ మంగళం పవర్ స్టేషన్ నేడు తిరిగి పనిప్రారంభించింది.

కేంద్ర ప్రభుత్వ ఇరిగేషన్ మంత్రి కాపీఖ్ మహ్మద్ ఇబ్రాహిం, డిప్యూటీ మంత్రి సైఫుద్దీన్ లాల్ హోదీ త్వరలో కేరళలో పర్యటించి వరద ప్రమాద సమాచారలు స్వయంగా తెలుసుకోనున్నారు. కేంద్రజల విద్యుత్కమీషన్‌లోని వరదల వ్యవహారాల చీఫ్ ఇంజనీర్ శ్రీ పి. ఆర్. అహుజా కూడా వచ్చేవారం కేరళలో పర్యటిస్తారట.

వరద బాధితులకు పాయపడవలసిందిగా కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి నేడొక విజ్ఞప్తి ప్రకటన కావించారు. రాష్ట్రపతినుండి, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర గవర్నర్లనుండి కూడా సానుభూతి సందేశాలు కేరళ గవర్నరుకు పంపబడ్డాయి.

ప్రణాళికా ప్రచార కృషిలో ప్రజల సహకారం

తృతీయ ప్రణాళికలో 30 లక్షల రూపాయల కేటాయింపు

న్యూఢిల్లీ, జులై 7

ప్రణాళికా ప్రచారం నిమిత్తము అనధికార సంస్థలకూ, స్వచ్ఛంద సంస్థలకూ, తృతీయ ప్రణాళికా కాలంలో కేంద్రసమాచార రేడియో మంత్రిత్వశాఖ శాఖాలికంగా 30 లక్షల రూపాయలు కేటాయించడానికి నిర్ణయించింది. ఇందు నిమిత్తం తొలి ప్రణాళిక కాలంలో 1.30 లక్షలు, ద్వితీయ ప్రణాళిక కాలములో 21 లక్షల రూపాయలు వెచ్చించబడ్డాయి.

గోష్ఠులు, ప్రసంగాలు, చర్చాగోష్ఠులు ఏర్పాటు చేయడానికిగాను అనధికార సంస్థలకు ఈ గ్రాంట్లు యిస్తారు. ఈ రంగంలో లోగడనుంచీ పనిచేస్తున్న సంస్థలకు ఈ విషయంలో ప్రాధాన్యం యివ్వబడుతుంది. చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం, సాంఘిక సంక్షేమం, సాంఘిక సేవా శిబిరాల నిర్వహణ, స్థానికాభివృద్ధి కార్యక్రమాలకు అంగబల సేకరణ, అధికారోత్పత్తి, సేవా సహకార సంఘాలు, కుటుంబ నియంత్రణ మొదలైన కార్యక్రమాలలో ప్రజా సహకారము అవసరము కాగలదు.

భారత్ సేవక్ సమాజ్ సమాచార శాఖ అయిన జాన్‌జాగ్రన్ బృందం ప్రణాళికా ప్రచార కృషిలో 1958 నుంచీ ప్రముఖ పాత్రను నిర్వహిస్తున్నందున ఈ పథకము క్రింద అదిముఖ్య ఏజెన్సీగా వుండగలదు. ద్వితీయప్రణాళికాకాలంలో శ్రీరామకృష్ణ విద్యాలయ, అ. భా. మహిళా సభ, వై. యం. సి. ఏ, అనేక విశ్వవిద్యాలయాలకూ సమాచార కేంద్రాలు [illegible], జాతీయ ప్రణాళిక దినోత్సవం నిర్వహణకూ గ్రాంట్లు యివ్వబడ్డాయి.

ముస్లిం ఓట్లసంపాదనకు ముస్లిం కన్వెన్షన్

కాంగ్రెస్ జరిపిందని సోషలిస్టు పార్టీ అధ్యక్షుని ఆరోపణ

అల్లాబాద్, జులై 7

రానున్న జనరల్ ఎన్నికలలో ముస్లింఓట్లను సంపాదించు ఉద్దేశంతో కాంగ్రెసు యీ మధ్య ముస్లిం కన్వెన్షన్‌ను జరిపిందని అఖిలభారత సోషలిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ రాజ్ నారాయణ్ సింగ్ ఆరోపించారు. కాంగ్రెసు నానాటికి ప్రజాదరణను కోల్పోవుచున్నదని, అందుకే అది తన అధికారాన్ని నిల్పుకొనుటకు యిట్టి మార్గాల నవలంబించిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ యిపుడు ముస్లిం కన్వెన్షన్ పట్ల ఆమోదము తెలిపిందిముందుముందుముస్లింభాషను కూడ దేశములో ఏర్పాటుచేసి ముస్లిములపట్ల సానుభూతి కలిగినది కాంగ్రెసుపార్టీ ఒక్కటేనని ప్రకటించుట కూడ జరుగవచ్చునని ఆయనచెప్పారు, కాంగ్రెసు అవలంబించిన యీ విధానము జాతీయ సమైక్యతకు భంగకరమైందని ఆయన హెచ్చరించారు.

హిందూ కన్వెన్షన్‌ను ప్రస్తావించి ముస్లిం కన్వెన్షన్ కన్నా హానికరమైందన్నారు. సోషలిస్టు, ప్రజా సోషలిస్టుపార్టీల విలీనీకరణకయి యెట్టి యత్నాలు జరుగలేదని ఒక విలేఖరి ప్రశ్నకు శ్రీ రాజ్‌నారాయణ సింగ్ సమాధానమిచ్చారు.

జులై 12న హైద్రాబాదులో జరుగనున్న పార్టీ జాతీయ కార్యనిర్వాహకవర్గ సమావేశములో పాల్గొనేందుకయి శ్రీ రాజ్ నారాయణ్ హైదరాబాదు వెళుతూ నిన్న ఇచట రైల్వేస్టేషన్‌లో విలేఖరులతో పై విధముగా అన్నారు. హైదరాబాద్‌లో జరిగే కార్యనిర్వాహక వర్గ సమావేశంపార్టీఎన్నికల మానిఫెస్టోకు తుదిరూపమిచ్చుటే కాక దేశములోని రాజకీయపరిస్థితులను పరిశీలిస్తుంది.

కాంగ్రెసు టికెట్ కై అసెంబ్లీ స్పీకర్ దరఖాస్తు

హైదరాబాద్, జులై 7

ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు 1962 లో జరుగనున్న సాధారణ ఎన్నికలలో పోటీచేయుటకు కాంగ్రెసుపార్టీ టిక్కెట్టుకు దరఖాస్తుపెట్టినట్లు తెలుస్తున్నది.

గతజనరల్ ఎన్నికలలో శ్రీ కాళేశ్వర రావు విజయవాడ నియోజక వర్గంనుండి అసెంబ్లీకి ఎన్నికయినారు.

గ్రామ ప్రజలకు శ్రీ సంజీవ రెడ్డి
శ్రీ అల్లూరి ఉద్బోధ

ప్రజలకు దఖలుపరచబడిన అధికారం దుర్వినియోగమైతే ప్రమాదమని హెచ్చరిక

వరంగల్, జులై 7

స్వయం సహాయదృక్పథంతో ప్రస్తుతం నిర్వహించబడుతున్న వివిధ సంక్షేమ పథకాలను అమలు జరుపుటలో ఉత్సాహంతో పాల్గొనుట ద్వారా వాటి విజయానికి ప్రజలు తోడ్పాలని నేడు అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవ రెడ్డి రాష్ట్ర పి.డబ్ల్యు.డి. మంత్రి శ్రీఅల్లూరి సత్యనారాయణరాజు రాజు ఉద్బోధించారు.

కరీంనగర్ జిల్లా హుజూరాబాదులో పూర్వవిస్తరణజిల్లాకుకు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి నేడు ప్రారంభోత్సవంచేశారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర బ్లాక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు అధ్యక్షతవహించారు. శ్రీ సంజీవరెడ్డి పంచాయతీసభ్యులను, గ్రామస్థులను వుద్దేశించి చేసిన ప్రసంగంలో మాట్లాడుతూ అధికారవికేంద్రీకరణ పథకం యొక్క ప్రధాన ఆశయం. గ్రామీణ కార్యక్రమనిర్వహణలో తమవిధులను, బాధ్యతలను గుర్తించి కృషిచేయగలవనే విశ్వాసంతో గ్రామ పంచాయతీలకు విశేషాధికారాలను కట్టబెట్టబడినన్నారు. ప్రజలు తమకు కేటాయించిన కార్యక్రమం నిర్వహించుటకై దఖలుపరచిన అధికారాన్ని అప్రమత్తతతోవినియోగించుకోవాలని అప్పుడే లభించిన యీఅవకాశము సార్థకమవుతుందని లేక అది మరో విధంగా దుర్వినియోగం కావటమంటూ తటస్థిస్తే కొన్ని సమయాలలో యిది దూషణకు గురికావడమేకాక ప్రమాద పరిస్థితులను తెచ్చిపెట్టటం కూడ జరుగవచ్చునని ఆయన హెచ్చరించారు. ఆనారోగ్యం పేదరికం, నిరక్షరాస్యత మొదలైన వాటిని నిర్మూలించుటకై అమలు జరిపే కార్యక్రమాలను నిర్విఘ్నంగా నిర్వహించుటలో అధికారులు అనధికారులు పరస్పర సహకార మలవర్చుకొని ఉభయులు సమాన భాగస్వాములై కృషిచేయాలని శ్రీ సంజీవరెడ్డి సలహా యిచ్చారు.

కనీస నిత్య జీవితావసరాలను తీర్చుకొనుటకైనా కష్టించి పనిచేయవలసిందని రాష్ట్ర పి.డబ్ల్యు.డి.మంత్రి శ్రీఅల్లూరి హితవు చెప్పారు. ప్రతిదానికీ బస్తీలమీద ఆధారపడవద్దని స్వయం సహాయశక్తిని పెంపొందించుకోవలసిందని గ్రామస్థులకు సలహా యిస్తూ పరిస్థితులను మెరుగుపరుచుకొంటూ అభివృద్ధి చెందుటకు వీలుగా గ్రామ పంచాయతీ సభ్యులు వీరికి సరియైన పద్ధతిలో సూచనలు చేయాలని ఆయన అన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభ్యున్నతిని సాధించుటకై తమబాధ్యతలను ప్రజలు గుర్తించుటకుగాను అధికార వికేంద్రీకరణ పథకంవుద్దేశించబడిందని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి చేసిన ఉపన్యాసంలో నవీనశాస్త్రీయ పద్ధతులలో వ్యవసాయమును అభివృద్ధిచేసుకోవలసిన ఆవశ్యకతను వివరించారు.

లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామాల స్థాయిలో సహకార సంస్థలను నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించిందన్నారు. ఎన్నికైన పంచాయతీల నిర్వహణలో, గ్రామాలలోని స్వార్థ శక్తులు కల్పిస్తున్న ఆటంకాలను గమనించుటలో ప్రజలు జాగరూకులై వుండాలని ఆయన హెచ్చరించారు. పంచాయతీలుసాఫీగా నడిచేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని శ్రీ కొండా లక్ష్మణ్ హామీఇచ్చారు.

కులమత వర్గవివక్షత లేకుండా నిజాయితీతో దేశానికి సేవచేయాలని మాజీమంత్రి శ్రీ జె.వి. నరసింగరావు ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

కరీంనగర్ జిల్లా కలెక్టర్ నూరుల్లా హుస్సేనీజాఫ్రీ అతిథులకు స్వాగతం చెప్పారు.

రూర్కేలావద్ద సాంకేతిక శిక్షణ సంస్థ

రిఫైనరీ ఫౌండేషనుకు ప్రారంభోత్సవం

రూర్కేలా, జులై 7

ఇక్కడ రూర్కేలా ఉక్కు కర్మాగారానికి చెందిన సాంకేతిక శిక్షణ సంస్థలో తొలి రిఫైనరీ, ఫౌండ్రి పావునకు ప్రారంభోత్సవం జరిగింది.

ఈ సంస్థకు చెందిన ఇంతవరకు నిపుణులైన శిక్షణార్థులు పనివారు స్వయముగా నిర్మించిన ఈ పావులో రిఫైనరీలో, యంత్రాలకు సంబంధించిన పనిలో శిక్షణ ఇస్తారు.

ఈ సాంకేతిక సంస్థలో ఇంకా అనేక ఇతర పావులు ఉన్నాయి. వాటిల్లో ఫిట్టింగ్, వెల్డింగ్, విద్యుత్ రికరాల మరమ్మతులు యంత్రాల నిర్వాహణ, నమూనాల తయారీవంటి వృత్తి పనులలో, కొంతవరకు నిపుణులైన పనివారు శిక్షణ పొందుతారు. వీరుకాక ఇంజనీరింగ్ పట్టభద్రులు మొదలైనవారుకూడాఇక్కడే శిక్షణ పొందుతారు.

ఈసాంకేతిక శిక్షణ సంస్థ దాదాపు రెండు సంవత్సరాల క్రిందట ప్రారంభించబడింది.

సికింద్రాబాద్ జనరల్ బజారులో వేంచేసియున్న శ్రీ జగన్నాథస్వామి వారి రథోత్సవం మామూలుగానే యీయేడుకూడ జులై 14న జరుగుతుంది.

సచివాలయ శంకుస్థాపనోత్సవ బహిష్కరణ

ప్రభుత్వ ధోరణి మారకున్న తాను ప్రజలనుకోరాల్సివస్తుందని పండిత్ నరేంద్రజీ ప్రకటన

హైదరాబాద్, జులై 7

బేగంపేటలో సచివాలయ భవనానికి రాష్ట్రపతిచే జరిపించు శంకుస్థాపనోత్సవాన్ని బహిష్కరించాలని తాను ప్రజలను కోరాల్సివస్తుందని ఆర్యప్రతినిధిసభ కార్యదర్శి పండిత్ నరేంద్రజీ రాష్ట్రప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రపతిఅంటే అమితమైన గౌరవ ప్రపత్తులు ఉన్నా ప్రజాభీష్టమునకు వ్యతిరేకముగా ప్రభుత్వం బేగంపేటలో సచివాలయ నిర్మాణాన్ని సంకల్పించినందున తాను ఈచర్య తీసుకోవలసి వస్తున్నదని ఆయన తెలిపారు.

కుతుబ్ షాహీరాజధానిని గోల్కొండ నుండి హైదరాబాదుకు మార్చుటలో పోల్చుతూ ఒక ప్రభుత్వ ప్రతినిధి తెలిబుచ్చిన అభిప్రాయాలను పండిత్ నరేంద్ర జీ విమర్శిస్తూ ఆయన ఆంధ్ర, తెలంగాణాను జయించిందనే ధోరణిలో మాట్లాడాడని, ఒకవేళ అయ్యవ ఈ అభిప్రాయాన్ని కలిగియున్న అది పొరపాటనీ, ఆ విధంగా ఆలోచించే వారు తమభావాలకు స్వస్తిచెప్పుకున్న ప్రజాస్వామ్య వ్యవస్థకు క్షేమకరము కాదనీ హెచ్చరిక చేశారు.

ప్రజలు బేగంపేటలో నిర్మించుటకు వ్యతిరేకతను తెలిపినచో సచివాలయ భవన నిర్మాణాన్నే విరమిస్తామని ఒక ప్రభుత్వ ప్రతినిధి ప్రకటించుటను శ్రీ నరేంద్రజీ తీవ్రంగా విమర్శిస్తూ ఒకవేళ ప్రభుత్వం ప్రజాభీష్టమునకు వ్యతిరేకముగా ప్రవర్తించదలచినచో హైదరాబాద్ ప్రజలు తమ వ్యతిరేకతను తెలుపుతూ ప్రభుత్వంతో పోరాడుటకు హక్కు కలిగియున్నారని ఆయన అన్నారు.

బహిరంగ స్థలాలలో భిక్షాటన పై నిషేధం

అనేక రాష్ట్రాలలో చట్టాలద్వారాచర్య

న్యూఢిల్లీ, జులై 7

బహిరంగ స్థలాలలో భిక్షాటన దేశంలోని అనేకరాష్ట్రాలలో ప్రత్యేక చట్టాలద్వారా నిషేధించబడింది.

పశ్చిమబెంగాల్, మద్రాస్, మహారాష్ట్ర, గుజరాత్, బిహార్, ఉత్తరప్రదేశ్, మైసూరు, కేరళ రాష్ట్రాలలో ఇందుకు సంబంధించిన ఏదోరకం చట్టాలున్నాయి. రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాలు చట్టాలు చేయడానికి పరిశీలనలు జరుపుతున్నాయి.

ఢిల్లీలో, బొంబాయి రాష్ట్ర భిక్షాటన నిరోధక చట్టం కొలది మార్పులతో విస్తరింప చేయబడింది త్రిపుర, మణిపూర్, అండమాన్ నికోబార్ లక్షదీవులు, మినికాయ్, అమీన్‌దీవులలో బిచ్చగాండ్ర సమస్య అంత ఎక్కువగా లేదు.

దేశ ద్రిమ్మలను సత్పవర్తన పూచీ కోరడానికి, వారిని అరెస్టు చేయడానికి క్రిమినల్ శిక్షాస్మృతిలో అవకాశాలు కల్పించారు.

ద్వితీయప్రణాళికా కాలంలో సంరక్షణ కార్యక్రమంక్రింద రాష్ట్రాని కొంకటిచొప్పున వృద్ధులు, వికలాంగులు వ్యాధిగ్రస్తులై పనిచేయగాండ్రకు రక్షణ గృహాలను నెలకొల్పే విషయాన్ని పరిశీలించడానికి భారతప్రభుత్వం తలపెట్టింది. ఈసంవత్సరం మొదట్లో అందిన వార్తలనుబట్టి అవధకంక్రింద అట్టిగృహాలను నెలకొల్పడానికి ఆంధ్ర ప్రదేశ్, బీహారు, మహారాష్ట్ర, జమ్ముకాశ్మీర్, కేరళ, మధ్యప్రదేశ్, మైసూర్, మద్రాసు, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, త్రిపురా ప్రభుత్వాలు మంజూరుచేశాయి.

ఆంధ్రప్రదేశ్ డిసిప్లినరీ ప్రొసీడింగ్స్ ట్రిబ్యునల్ కార్యాలయాన్ని హైదరాబాదు నాంపల్లిలోని పాత కస్టమ్స్ నాకానుంచి మొక్రంజాహి రోడ్డులోని సి. ఎస్. బి. 9/ పశ్చిమకు మార్చారు. నూతన భవనములో ఈ కార్యాలయము గత 3వ తేదీనుంచి పనిచేస్తున్నది.

లేడీడాక్టర్ లేని వనపర్తి సివిల్ హాస్పిటల్

వనపర్తి, జులై 7

వనపర్తి వైద్యాలయం పట్ల ప్రభుత్వము ఏమాత్రము శ్రద్ధవహించుట లేనందున తాబూ కాపరులు మిక్కిలి ఇబ్బందులకు పాలుగావాల్సి వచ్చుచున్నది. స్వాతంత్ర్య మునకు పూర్వమునుండి ఇచటి వైద్యాలయములో ఒక ఎమ్ బి.బి. ఎస్, డాక్టరే కాక లేడీ డాక్టర్ కూడ యుండేది. కాని గత పదేండ్లనుండి లేడీ డాక్టరు కొన్నిమాసాలుంటే మరికొన్నిమాసాలుండదు. దాదాపు 160 గ్రామాలు గల యీ తాలూకాలో ప్రభుత్వ వైద్యాలయం యిరొక్కటే అయినా క్రమంగా లేడీ డాక్టరు లేనందువల్ల యిచటిప్రజలకు మిక్కిలి యిబ్బందులు కలుగుచున్నవి. చాలా కాలం నుండి యున్న యీ వైద్యాలయం అభివృద్ధి చెందుటకు బదులు దానాటికి క్షీణదశను పొందుచుండుట మిక్కిలి శోచనీయము. ప్రభుత్వము తక్షణమేచర్య తీసుకొని లేడీడాక్టరును యిచటనియమించుట యెంతైనా అవసరం. అంతేగాక వైద్యాలయాన్నభివృద్ధి పరచి తగుసౌకర్యాలు కూడ కలిగించాలని తాలూకా ప్రజలు కాంక్షిస్తున్నారు.

(ఆ. వి.)

జూదగృహాలపై పోలీసు దాడులు

6 గురు అరెస్టు

హైదరాబాదు, జులై 7

నగర పోలీసు శాఖకు చెందిన మొదటి డివిజన్‌కు సంబంధించిన సిబ్బంది గత రెండు రోజులలో హుస్సేనీఆలం, మీర్‌చౌక్ ప్రాంతాలలో దాడులు జరిపి మూడు పట్టా జూద వ్యాపారపు కేసులను పట్టుకొన్నది. ఈ సందర్భములో 78 రూపాయలు నగదును, జూదపు వస్తువులను వశపరచుకొని 6 గురిని అరెస్టుచేసి మేజిస్ట్రేట్ కోర్టులో వారిపై జూదపు చట్టము క్రింద చార్జిషీట్ దాఖలు చేసింది.

ముగ్గురు వ్యభిచారిణుల అరెస్టు

హైకోర్టు, చార్మినార్, మీర్‌చౌక్ ప్రాంతాలలోని రోడ్లదారులలో విటుల వాకర్షించ ప్రయత్నిస్తున్న ముగ్గురు పడుపుకత్తెలను వ్యభిచార నిరోధ చట్టముక్రింద అరెస్టు చేయటం జరిగింది. నగర పోలీసు అసిస్టెంటు కమీషనర్ శ్రీ పద్మారెడ్డి పర్యవేక్షణలో యీ దాడులు జరిగాయి.

నగర పోలీసు శాఖాధికారులు సుల్తాన్‌బజార్‌లోని కి. శే. డా॥ జహంగీర్ యింటి కొయ్య అల్మారాలో ఆకస్మికముగా మాయమైన రత్నాలు, వజ్రాలు, ముత్యాలు తాపిన బంగారు నెక్లెస్‌ను, తిరిగి యీ నెల 1న యథాతథంగా వశపరచుకోవటము జరిగింది. ఈ అభరణము సుమారు రు. 3 వేలు విలువ చేస్తుందని తెలుస్తున్నది. పోలీసు అసిస్టెంట్ కమీషనర్ శ్రీ ఆర్. వి. సుబ్బారావు, ఇన్సుపెక్టరు శ్రీ పుల్లారెడ్డి సహకారముతో యీ దొంగతనము విషయములో దర్యాప్తు జరిపిపోయిన ఆభరణాన్ని తిరిగి ఒక మరాఠాదొంగ నుంచి సంపాదించగలిగారు.

శ్రీశైల దేవాలయ పునరుద్ధరణ
పట్ల రాష్ట్రపతి శ్రద్ధాసక్తులు

ఉపసంఘ నియామకాన్ని అభినందిస్తూ సందేశం

హైదరాబాదు, జులై 7

కర్నూలు జిల్లాలోని భ్రమరాంబా, మల్లికార్జున స్వామి వార్ల దేవస్థానములను పునరుద్ధరించుటకై విరాళములు వసూలు చేయుటకు ఉపసంఘాన్ని నియమించినందుకు రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ తన హర్షాన్ని వెలిబుచ్చుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక సందేశం పంపారు.

శ్రీశైల దేవస్థాన పునరుద్ధరణకై రాష్ట్ర ప్రణాళికల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షతన 80 మంది సభ్యులతో యేర్పాటు చేయబడిన యీ సంఘం యీరోజున ప్రథమంగా ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అధ్యక్షతన యిక్కడ సమావేశమైనది. యీపునరుద్ధరణ కార్యక్రమము పూర్తిచేయడానికి రూ. 12 లక్షల వ్యయము కాగలదని అంచనా వేయబడినది. దేవస్థానమునకు చెందిన నాలుగు గోపురాలకు మరమ్మత్తులు చేయటం మండపములు పునర్నిర్మించటం యాత్రికులకు వసతి సౌకర్యాలు కల్పించటం యీ కార్యక్రమంలో చేరివున్నవి. మరమ్మత్తు కోరుతున్న యీ నాలుగు గోపురాలలో ఒకటి ఛత్రపతి శివాజీచే నిర్మించబడినది.

కర్నూలుజిల్లాలోని నల్లమల అడవులలో శ్రీశైల దేవాలయంవున్నది భారతదేశంలోని ద్వాదశజ్యోతిర్లింగములలో నిది ఒకటి. యీదేవుని పేరు శ్రీ మల్లికార్జునస్వామివారు. ఆయన దేవేరినామము భ్రమరాంబా దేవి అమ్మవారు. ఈమెదేశంలోనిఅపారశక్తులలో ఒకటి అని ప్రతీతి.

ద్వాపరయుగానికి చెందిన మహాభారత కథలోని పాండుకుమారులలో ఒకడైన అర్జునుడు శ్రీశైలంలో శ్రీ మల్లికార్జుస్వామివారి అనుగ్రహంతో పాశుపతాస్త్రమును సంపాదించి కౌరవులను జయించగలిగాడన్న కథ వాడుకలోవున్నది.

కృతయుగంలో హిరణ్యకశిపుడు శ్రీశైలమును తన పూజాగృహంగా వినియోగించుకొనేవాడని, త్రేతాయుగంలో శ్రీరామచంద్రులవారు తన దేవేరి సీతా అమ్మవారితో యీ ప్రాంతాలలో పర్యటించటం జరిగిందని యీస్వామిని సందర్శించారని, అంతేకాక ఆయన సహస్ర లింగాలను ప్రతిష్ఠించారని అందులో ఒకటి శ్రీశైలంలో వున్నదని విశ్వసించబడుచున్నది. పూర్వం మహాశివరాత్రి నాడు, తెలుగు ఉగాదినాడు యాత్రికులు యీమహాక్షేత్రాన్ని సందర్శించి స్వామిని సేవించటం జరుగుతుండేది. కర్నూలు-గుంటూరు రహదారితో కలుపుతూడోన్నాలమీదుగా కొండకు పక్కారోడ్డు వేయుటకుముందు వేసవి కాలము మినహా మిగతాఅన్నిరోజులలోను యీక్షేత్రము వన్యమృగాలతో చుట్టబడివుండేది. అకారణాన మిగతా కాలాల్లో స్వామిని దర్శించుకోడానికి పర్యాణికులకు వీలుండేదికాదు.

భారతప్రభుత్వం గ్రాంటుగా యిచ్చిన రూ. 26 లక్షలతో కొండ మీదకు 32 మైళ్ల పొడవుగలరోడ్డు వేయటంజరిగింది. ఇప్పుడు యాత్రికులు సంవత్సరంపొడుగునా మల్లికార్జునస్వామిని సేవించుకొనుటకు వీలుగా నిత్యమూ బస్సుసర్వీసు నిర్వహించబడుచున్నది.

ఆలయపునరుద్ధరణ సంఘంచేయ తలపెట్టిన మహత్తర కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగాలని అఖిలపక్షరాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్, ఉత్తరప్రదేశ్ గవర్నర్ డా॥ బూ. రామకృష్ణరావు, మహారాష్ట్ర గవర్నర్ శ్రీ శ్రీప్రకాశ, కేరళగవర్నర్ శ్రీ వి.వి.గిరి, మైసూర్ గవర్నర్ శ్రీ చామరాజఒడయర్, మహారాష్ట్ర, గుజరాత్, కేరళ ముఖ్యమంత్రులు, లోకసభ సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్, కేంద్ర మంత్రి డా॥ కె.ఎల్. శ్రీమాలి, హైదరాబాద్ గోపాలరెడ్డి శుభాకాంక్షలు పంపారు.

సోమాలీ రిపబ్లిక్ అధ్యక్షత

ముగాడియ, జులై 7

సోమాలీ జాతీయ అసెంబ్లీ యీవేళ ఆరేళ్ళగడువుకై సోమాలీ రిపబ్లిక్ అధ్యక్షుడుగా అదెన్ అబ్దుల్లా ఉస్మాన్‌ను ఎన్నుకొన్నది. ఉస్మాన్ ప్రస్తుత శాశ్వతాధ్యక్షుడుకూడా. సోమాలీ రాజ్యాంగం ప్రకారంఎవరూ అధ్యక్షుపదవికి వరుసగా రెండుపర్యాయాలు ఎన్నికకారాదు.

చమురు పరిశ్రమాభివృద్ధి: ఇటలీ సంస్థతో ఒప్పందం

రోం, జులై 7

నూనె పరిశ్రమ అభివృద్ధి వ్యవహారాలు, తగు కార్యక్రమాల నిర్వహణకుగాను భారత ప్రభుత్వంతో 98 వేల మిలియన్ లైర్ల (ఇటలీనాణెం) మేరకు ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోడానికి ఇటలీ స్టేట్ ఆయిల్ కార్పొరేషన్ ప్రతినిధి ఒకరు త్వరలో ఢిల్లీకి వెళ్లనున్నాడు ఆఇటలీసంస్థపేరు ఎన్ సెనాజనేల్ ఇడ్రోకార్బురీ (ఇ.ఎన్.ఐ)

ఈ ఇ. ఎన్. ఐ సంస్థఇండియాలో నూనెశుద్ధి కర్మాగారాలు నిర్మిస్తుంది. పెట్రో - కెమికల్ వర్క్స్ ఏర్పాటు చేస్తుంది అస్సాంలోని నహర్‌కాటియాగమలనుండి నూనెను అస్సాం బిహార్లలోని రిఫైనరీలకు చేర్చేందుకు అస్సాంలో పైప్ లైన్ నిర్మిస్తుందికూడ నూనె గనులపరిశోధనకై కూడా యీ సంస్థ పరికరాలు సమకూర్చుతుంది

ఇటీవల భారత నూనెగనుల వ్యవహారాల మంత్రి శ్రీ కె జి. మాలవీయ ఇటలీకి వచ్చినప్పుడు యీ ఒప్పందం అంశాలు చర్చించబడి తేల్చబడ్డాయి. ఒప్పందం వివరాలు రహస్యంగానే ఉంచబడ్డాయి.

బస్తర్ మాజీమహారాజు వివాహం

రహస్యంగా ముగింపబడినవైనం

న్యూఢిల్లీ, జులై 7

బస్తర్ మాజీ పరిపాలకుడు ప్రవీణ చంద్ర భంజ్‌దేవ్ పటన్ యువరాణి శుభ్ రాజ్‌కుమారిని న్యూఢిల్లీలోని తమ నివాస గృహంలో జులై 4న రాత్రికి వివాహం చేసుకున్నాడు.

ఈ వివాహకాండ గుప్తంగా జరిగిపోయింది. కేంద్ర హోం మంత్రిగానికి ఈ వృత్తాంతం తెలియనే తెలియదు. భంజ్‌దేవ్‌ను పత్రికా ప్రతినిధులు కలుసుకొనగా తాము వివాహము చేసుకున్నామని త్వరలో బస్తర్‌కు వెళ్ళనున్నామని తెలిపారు. "మీరుబస్తర్ లో ప్రవేశించడానికిఇంకేమైనా నిషేధంఉన్నదా?" అనిప్రశ్నించగా తమ కానివయం ఏమీ తెలియదని సుపరిపాలనలో మహిళలను నిర్బంధించబోరని తమను అరెస్టు చేసినా తమభార్యను బస్తర్ లోని తమ భవనాన్ని ఆక్రమించుకోనిస్తారని తెలిపారు.

కామన్వెల్త్‌కూ ఐరోపా మార్కెట్‌కూ సంబంధం

అవసరమని యునైటెడ్ కింగ్డమ్ వాణిజ్య మండలి అధ్యక్షుని వివరణ

లండన్, జులై 7

ఐరోపాకు మార్కెట్‌కు కామన్వెల్తు దేశాల వాణిజ్యంతో సంబంధం కలిగించడంవల్ల స్పష్టంగా ప్రయోజనాలుంటవని జూన్ 29 వ తేదిన లండన్‌లోని కెనడా క్లబ్‌లో యునైటెడ్ కింగ్డమ్ వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ రెజినాల్డ్ మాడ్లింగ్ వివరించారు. ఐరోపాలో రెండువాణిజ్య సంఘాల పద్ధతి రాజకీయంగా చీలికలకు కారణమై పాశ్చాత్య దేశాలు బలహీనపడే ప్రమాదమున్నదన్నారు. ఐరోపా అంతటికీ ఒకే ఒక మార్కెట్ పద్ధతికి కామన్వెల్తుకూ వైరుధ్యమేమీ లేదన్నారు. రాజకీయంగా బలముగా ఉండాలంటే ఐరోపాలోనూ, కామన్వెల్తు దేశాలలోనూ ఒకే ఒక మార్కెట్ విధానాన్ని రూపొందించుకొనడమవసరమనీ, అందుకు అందరూ సహకరించడం అవసరమనీ శ్రీ మాడ్లింగ్ చెప్పారు.

భింగల్ పంచాయత్ సమితిలో గ్రామసహాయకుల శిక్షణ శిబిరం

(మా. వి) నిజామాబాద్, జులై 7

భింగల్ పంచాయతీ సమితిలో నున్న పచ్చల నడుకుడ గ్రామములో గ్రామసహాయ శిక్షణ శిబిరము ఈ మధ్య నిర్వహింపబడినది.

ఈ శిబిరమును జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ ఇబ్రాహీం అలీఖాన్ ప్రారంభించగా పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ సుదర్శన్ అధ్యక్షత వహించిరి. బ్లాక్ డెవలప్ మెంటు ఆఫీసర్ శ్రీ జాలప్రసాద్ గ్రామసహాయ శిక్షణ శిబిరము ఎందుకు ఏర్పాటు చేయబడినదో వివరముగా చెప్పారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ పి. లక్ష్మణ్ రావు, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు శ్రీ కృష్ణారెడ్డి, శ్రీ యల్. నర్సింహారావు, శ్రీ సుదర్శన్ రెడ్డి మరియు ముఖ్య అధికార్లు శిబిరములో ప్రసంగించారు.

నిజామాబాద్‌లో వన మహోత్సవ వారం

నిజామాబాద్ పట్టణములో అతి వైభవముగా వనమహోత్సవ వారం జరుపబడినది. జిల్లా కలెక్టరు, జిల్లాపరిషత్తు, మునిసిపాలిటీ, జిల్లా వ్యవసాయశాఖ, జిల్లాసూపరింటెండెంటు, ఆసుపత్రి మరియు ఫారెస్టు కార్యాలయాలలో మొక్కలు నాటబడినవి.

.....

నిరుద్యోగులైన జనపనార మిల్లుల కార్మికులు

ప్రభుత్వం తక్షణం సహాయ పడాలని విజ్ఞప్తి

హైదరాబాదు, జులై 7

నెల్లిమర్ల, చిట్టి వలస జనపనార మిల్లుల మూయటవల్ల యిబ్బందిపడుచున్న కార్మికులకు తక్షణ సహాయము కల్పించుటకు ప్రభుత్వము పూనుకోవాలని ఆంధ్ర ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ వెందుల జగన్నాథరావు ఒక విజ్ఞప్తి చేశారు.

పై రెండు మిల్లులు పని చేయనందువ నిరుద్యోగులయిన కార్మికులు పెక్కు బాధలకు గురికావలసి వచ్చుచున్నది. ముడిపదార్థాలు లభ్యమవాక మిల్లులు మూయాల్సి వచ్చిందని యాజమాన్యము తెలుపుచున్నది. ఈ కారణాన్ని శ్రీ జగన్నాథరావు ఖండిస్తూ 1960లో ఆంధ్రా పండించిన జనపనారలో రాష్ట్రములోని 4 జనపనార మిల్లులు 50 శాతాన్నే వినియోగించుకున్నవని, మిల్లుల మూసివేయుట వల్ల కార్మికులకు. 1,50,000 నష్టము కలిగిందని, యిదొక రీతి యాజమాన్యానికి లాభమేనని, ఏలూరు, గుంటూరులలోని మిగతా రెండు మిల్లులకు ముడి పదార్థాల కొరతే లేనప్పుడు నెల్లిమర్ల, చిట్టి వలస మిల్లులను కొరత యేర్పడిందని మూసివేయుట వింతగాయుందని అన్నారు.

మెరిసే ప్రతిదీ బంగారం కానట్లే

ప్రతి రంగు అద్దం నిజమయిన కూర్క్ కాదు

సులోచనాలనెప్పుడూ నమ్మకమైనచోట కొనాలి.

మేనేజరు షోరూం

డా॥ లుఖ్మాన్‌గారు

జనతా ఆప్టీషియన్

కంటి అద్దములనివుణులు, నేత్ర చికిత్సకులు, న్యూ వసంత్ విహార్ లాడ్జి ఎదురుగా నిజాం పాహిరోడ్, హైదరాబాద్.

ఫోన్: 5141.

ప్లవ సం॥ నిజ జ్యేష్ఠ బ॥ ఏకాదశి
రా. 7-27 కృత్తిక తె. 5-14
సా. వ. 4-43 మే. 6-28 వరకు
(శాలివాహన శకము: 17-4-1883)
8-7-1961 శనివారము

"నాలుగింటను వెండియు నాలుగింట, రెంట నైదింట మఱియును రెంట వేల్చి యజ్ఞశీలు రారాధించు నట్టి విష్ణు డిష్టదాయి ప్రసన్నుఁ డయ్యెడును నాకు."

— భాగవతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

8 జూలై 1961

శని వారము

పడుపు వృత్తి నిర్మూలన

దేశములో పడుపు వృత్తి నిర్మూలన కొరకు ప్రభుత్వ స్థాయిలో జరుగుచున్న కృషికి సంబంధించిన వార్తలు పత్రికలలో ప్రకటితమగుచున్నవి. వ్యభిచారమును జీవనాధారము గావించుకొను పరిస్థితి అత్యంత హృదయ విదారకమైనది. ఈపరిస్థితిని తొలగించుటకు జరుగు కృషి సర్వదా అభిలషణీయము. పత్రికలలో ప్రకటితమైన వార్తల ప్రకారము జమ్మూ- కాశ్మీరులోను కేంద్ర పరిపాలిత ప్రాంతాలలోను యీ వృత్తి లేదని చెప్పబడుచున్నది. ఇందుకు కారణము ఆర్థికముగా అక్కడి స్త్రీలకు యేదో యొక వృత్తి ఆధారముగా నుండుటయేనని చెప్పబడుచున్నది. ఇతర ప్రాంతాలలో గూడ జీవనాధారానికి యేదైన వృత్తిని అవలంబించు అవకాశము కలిగినచో యీవృత్తి చాలమట్టుకు అదృశ్యము కాగలదని చెప్పవచ్చును.

పడుపువృత్తి నిర్మూలన చట్టమొకటి మనదేశమున అమలులో నున్నది. అయిదు సంవత్సరాల క్రింద ఆమోదింపబడిన యీశాసనము ప్రకారము దేశములో పడుపువృత్తినిర్మూలనకు చర్యలు తీసికొనబడుచున్నవి. ఈ చర్యలలో ప్రధానమైనది రక్షణ గృహాలయేర్పాటు. ఇప్పటికి మన దేశములో డెబ్బదిరెండు రక్షణ గృహాలు స్థాపితమై మూడు వేల పైచిలుకు మందికి ఉపయోగించినవి. కాని యీసమస్య స్వరూపమును పరిశీలించినప్పుడు ఈరక్షణ గృహాల సంఖ్య చాల స్వల్పమని చెప్పక తప్పదు. అందుచేత యీ రక్షణ గృహాల సంఖ్యను తగినంత గా అన్ని ప్రాంతాలలోను పెంచవలసిన అవశ్యకత కలదు.

ఈ వృత్తిని అవలంబించు వారిలో అధిక సంఖ్యాకులు ఆర్థికముగా చితికిపోయి, జీవనాధారమునకు మార్గాంతరము లేనివారని చెప్పవచ్చును. ఇటీవల హైదరాబాదు నగరములోని ఒక హోటలులో పట్టుబడిన యొక స్త్రీ న్యాయస్థానములో ప్రవేశపెట్టబడిన తరువాత యిచ్చిన వాఙ్మూలములోని సంగతులు యీ సందర్భమున గమనించదగియున్నది. ఒకనాడు ఆర్థికముగా చాల మంచి స్థితిలో నుండిన వారు, పరిస్థితులు చెడిపోయినందున యీ విధమైన వృత్తిలోనికి దిగుచున్న నిదర్శనాలు అసంఖ్యాకముగా కనుపించుచున్నవి. తమ పిల్లలను పెంచి పెద్దజేసి తమ సంసారాలను నిర్వహించుకొనుటకును, జీవితములో తమ కనీస అవసరాలను దీర్చుకొనుటకును యీ వృత్తిలోనికి చాలమంది దిగవలసివచ్చుట జరుగుచున్నదని పరిస్థితిని పరిశీలించినవారి అభిప్రాయమైయున్నది. అందుచేత యీ సమస్యను పరిష్కరించుటలో సానుభూతి సంఘ సంస్కరణ దృక్పథము మిక్కిలి అవసరము.

నేరము మానసికముగా ఒక దౌర్బల్యమని భావించి, ఆ దౌర్బల్యమును తొలగించుటకు మానసిక చికిత్స చేయబడుచున్న సత్యము న్యాయశాస్త్రముతో పరిచయము కలవారందరికిని బాగుగా తెలిసియేయున్నది. అదేవిధముగా పడుపువృత్తి అవలంబన విషయములో కూడ యిదే దృక్పథముతో మనము ఆలోచించవలసి యుండును. కొందరిని పోలీసులు పట్టుకొని, రచ్చకెక్కించి, న్యాయస్థానాల చేత శిక్షలు విధింపజేసినంత మాత్రాన యీ దురాచారము నిర్మూలనమగునని చెప్పుటకు వీలులేదు. అంతేకాదు పోలీసులు యీరంగములో విశృంఖల విహారము గావించుట వలన గూడ కొన్ని క్లిష్ట సమస్యలు ఉత్పన్నము కాగలవు. ఈ సంగతులను గుర్తించి యీసమస్యా పరిష్కారానికి కృషి చేయవలసి యుండును.

సాంఘిక నేరాల నిర్మూలన పోలీసు స్థాయిలో జరుగజాలదు. అందువలన సమాజములో మరికొన్ని అవకతవకలు, అవాంఛనీయ పరిణామాలు ఉత్పన్నము కాగల ప్రమాదమును గూడ మనము విస్మరించుటకు వీలులేదు. ఈ రంగములో సాంఘిక సేవా సంస్థలు గురుతరమైన బాధ్యతలను నిర్వహించవలసి యుండును. ఈ వృత్తిని అవలంబించినవారి మానసిక దౌర్బల్యమును తొలగించుటకును, వారిలో హృదయ పరివర్తనము తీసికొని వచ్చుటకును సంఘ సంస్కర్తలు, సమాజ సేవా సంఘములు శ్రద్ధతో, సానుభూతితో కృషి జేయవలసి యుండును. ఆర్థికముగా యేదో జీవనాధారము యిటువంటి వారికి కలిగించు విషయమై ప్రభుత్వము మరియు సమాజ సేవా సంస్థలు తగు యేర్పాటులను గావించవలసి యుండును. పోలీసుల జోక్యము, శిక్షాస్మృతి వర్తింపువలన యెక్కువ ప్రయోజనము కలుగకపోవుటయే గాక అవాంఛనీయమైన మరికొన్ని పరిణామాలు రావచ్చును. ఈ విషయమై జాగ్రత్త వహించవలసి యుండును.

అనంతపురంలో పారిశ్రామిక వాడ

అనంతపురం, జూలై 7

అనంతపురములో రు 2.07 లక్షల వ్యయంతో ప్రయివేటు రంగములో పారిశ్రామిక వాడను నెలకొల్పడానికి సంబంధించిన పథకానికి ప్రభుత్వం మంజూరిఇచ్చింది. దీనికొరకు 40 ఎకరాల అనువయిన ప్లాటును సేకరించటంకూడా జరిగింది. ఇప్పటి వరకు పారిశ్రామికులను 80యూనిట్లు కేటాయించారు.

పౌరసంబంధాలు: ద్వితీయ ప్రణాళికా కాలంలో సమాచార పౌర సంబంధముల శాఖ ప్రణాళికా ప్రచారానికయి 100 సంగీత, నాటక ప్రదర్శనలు, 122 బహిరంగ సభలు, 100 చలనచిత్ర ప్రదర్శనలు, 80 యితర ప్రదర్శనలు నిర్వహించింది. ప్రణాళికకు సంబంధించిన 11,000 పుస్తకాలు పంచిపెట్టింది. జిల్లాపరిషత్తు తొలిసమ్మేళనం సందర్భంలో ఈశాఖ ఏర్పాటు చేసిన ప్రదర్శన మంటపానికి మొదటి బహుమతి లభించింది. క్రిందటి సంవత్సరం జిల్లా సమాచార కేంద్రాన్ని మొత్తం 48,000మంది సందర్శించారు.

ఇప్పటివరకు ఈ జిల్లాలో మొత్తం 5 వందల సాముదాయిక రేడియో సెట్టులను నెలకొల్పారు.

యు.పి. కాంగ్రెసులో ముఠాతత్వాలు

నానాటికి పెరుగుచున్నవనుట అసత్యమని శ్రీ చంద్రభాను గుప్త స్పష్టీకరణ

లక్నో, జులై 7

ఉత్తరప్రదేశ్ కాంగ్రెసుసంస్థలో ముఠాతత్వాలు నానాటికి పెరుగుచున్నవనుటను ముఖ్యమంత్రి శ్రీ చంద్రభాను గుప్త ఖండించారు. అట్టిభావాలుకలిగిన వ్యక్తులు నిజపరిస్థితులను తెలుసుకుంటే యు.పి. కాంగ్రెసులో ముఠాతత్వాలు లేవన్న విషయం వారికే బోధపడగలదని ఆయన అన్నారు.

రాష్ట్ర కాంగ్రెసులో ముఠాతత్వాలు పెరుగుచున్నవని ఈ మధ్య మంత్రివర్గానికి చెందిన ప్రముఖనాయకులు ఒకరు చేసిన ప్రకటన విషయం. వ్యతిరేక వర్గం వారు ఆరోపించినట్లు జిల్లా స్థాయిలో వారివట్ల పక్షపాత వైఖరిఅనుసరించుచుండుట నిజమేమో తెలుసుకొనుటకు ఒక విలేఖరి ప్రశ్నించగా పక్షపాతవైఖరి అనుసరిస్తున్నామని ఆరోపించువారంతా పచ్చి అబద్ధాలాడు చున్నారని ముఖ్యమంత్రి తెలిపారు.

అధ్యక్షులుగా ఎన్నుకోబడిన తరువాత సమైక్యతను సాధించుటకు తాను పూనిన శపథం యెంతవరకు సార్థకమయిందో తెలుసుకో గోరి మరొక విలేఖరి అడిగిన ప్రశ్నకు తాను కాంగ్రెసు అధ్యక్షునిగా ఎన్నికయినప్పటి నుండి అన్ని నిర్ణయాలు ఏకగ్రీవంగా జరిగినవని, కాంగ్రెసులో ముఠాతత్వాలు అసలేలేవని, యింతవరకు జరిగిన 8 కార్యనిర్వాహకవర్గ సమావేశాలలోనూ, 7 పార్లమెంటరీ బోర్డు సమావేశాలలోను ఏకగ్రీవనిర్ణయాలే జరిగినవని ముఖ్యమంత్రి చెప్పారు.

రాష్ట్ర లెజిస్లేచర్ కాంగ్రెసుపార్టీలో గూడ రాష్ట్ర కాంగ్రెసుకు 16 గురు సభ్యులనెన్నుకొను ప్రశ్న ఉత్పన్నమైనప్పుడు, విషయాన్ని పార్టీ నాయకులకువదలుట జరిగిందని, 16 గురు ఏకగ్రీవముగానే ఎన్నుకోబడి వారని శ్రీ గుప్త చెప్పారు.

ఢిల్లీలో పండిత నెహ్రూతో కాంగ్రెసు పత్రాన్ని, ప్రణాళికలను, పార్లెక్టులను గూర్చి మాట్లాడానని ఆయన ఒక ప్రశ్నకు సమాధానమిచ్చి వారు. కాంగ్రెసువర్గ విషయమై యింకా తుదినిర్ణయం జరుగలేదట.

బదీనాథ్ యాత్రికులు కొన్ని చోట్ల చిక్కుకొనిపోయిన విషయాన్ని గూర్చి ప్రశ్నించగా యిపుడు మార్గములో ఆటంకాలేవీ లేవని, యేవైనయి బృందములున్న తొలగించుటకు డిప్యూటీ రవాణా కమిషనర్ కోరబడినారని ఆయన తెలిపారు.

కాంగో పార్లమెంటు సమావేశం

జులై 15 తర్వాతగూడ జరుగుతుందనే నమ్మకం లేదట

లియోపాల్డువిల్లి, జులై 7

జులై 15 తర్వాత కాంగో పార్లమెంటు సమావేశము జరుగుటకు చట్టబద్ధమైనట్టి అవరోధాలను ప్రెసిడెంటు కసవుబు జారీచేసిన వుత్తర్వు ద్వారా తొలగించినప్పటికీ ఆ తేదీ తర్వాత పార్లమెంటు సమావేశమౌతుందనే నమ్మకం మాత్రంలేదు. కసవుబు జారీ చేసిన వుత్తర్వులో పార్లమెంటు రెండు ఛేంబర్ల అధ్యక్షులు ఒక నిర్ణయానికి వచ్చి తేదీ నిర్ణయము చేయాలని సూచించబడింది. ఇది అసంభవమని దౌత్య వర్గాలు భావించుచున్నవి. రెండుఛేంబర్ల అధ్యక్షుల గడువుజూన్ 21 కే అంతమైంది. పార్లమెంటును పునఃసమావేశ పరచేందుకై తేదీ నిర్ణయము చేయుటలో ఎగువ సభాధ్యక్షులు ప్రధాని జోసెఫ్ ఇలియో లోవర్ హౌస్ అధ్యక్షులు జోసెఫ్ కసాంగోతో ఏకీభవించే నమ్మకము లేదట. అందుకు కారణము ఇలియో జాతీయ మిశ్రమ మంత్రి వర్గాన్ని యేర్పాటు చేయాలని వుద్దేశము కలిగియుండుటే.

ఉత్తర సిక్కింలో నిర్మించబడిన బెయిలీ బ్రిడ్జి

శకటముల రాకపోకలకువిడుదల

కాలింపాంగ్, జులై 7

ఉత్తర సిక్కింలో రాంగ్ రాంగ్ జార్జివద్ద నిర్మించబడినట్టి ఆసియాలో కెల్లా ఎత్తయిన పొడవైన బెయిలీ సస్పెన్షన్ బ్రిడ్జి నేడు శకటముల రాకపోకలకై తెరువబడినది. ఈ బ్రిడ్జి నాలుగు వందల అడుగుల పొడవు. 600 అడుగుల ఎత్తు ఉన్నది. సిక్కిం రాజధాని గాంగ్‌టాక్‌కు 40 మైళ్ళ దూరంలోగల ఈ బ్రిడ్జిని భారత ఇంజనీర్లు నిర్మించారు. ఇది ఉత్తర సిక్కిం రహదారిలో భాగంగా టిబెట్‌కు కలనిడున్న సిక్కిం సరిహద్దుతో గాంగ్‌టాక్‌కు ఇది సంబంధాన్ని కలుపుతుంది.

సైనిక వైద్యదళంలో సివిలియన్ వైద్యులు

షార్టు సర్వీసు రెగ్యులర్ కమిషన్లు

న్యూఢిల్లీ, జులై 7

సైనిక వైద్య దళములో షార్టు సర్వీసు రెగ్యులర్ కమిషన్ల మంజూరుకు సివిలియన్ పురుష వైద్యుల నుంచీ, స్త్రీ వైద్యుల నుంచీ దరఖాస్తులు కోరబడుతున్నాయి. వాటి గడువు 8 ఏళ్ళు. అవసరమైతే ఏడేళ్ళ వరకు పొడిగించవచ్చును. అభ్యర్థులు భారతీయులై వుండి, ఆరోగ్యవంతులై వుండి, 1956 వ సంవత్సరపు భారత వైద్యమండలి చట్టము మొదటి లేక రెండవ షెడ్యూలు, లేక మూడవ షెడ్యూలులోని రెండవ భాగములై నెన్సియేటు అర్హత మినహాగా లోగడ పేర్కొన్న వైద్య అర్హతలు కలిగివుండాలి. ఏ రాష్ట్ర వైద్యుల జాబితాలోనైనా వారి పేరు నమోదు అయివుండాలి.

1961 డిసెంబరు 31 నాటికి 45 సంవత్సరాల లోపు వయస్సు గలిగి వుండాలి. ప్రత్యేక అర్హతలుగల ప్రవీణుల విషయములో వయస్సుకు సంబంధించిన నిబంధనలు సడలించబడతాయి.

షార్టు సర్వీసు రెగ్యులర్ కమిషన్లు పొందినవారు ఆ తర్వాత శాశ్వత రెగ్యులర్ కమిషన్లకు అర్హతలున్నీ వుంటే, పరిశీలించబడతారు. ఎం. ఆర్. సి. పి., ఎఫ్. ఆర్. సి. ఎస్., ఎం. ఆర్. సి. ఓ. జి. లాంటి పోస్టు గ్యాడ్యుయేటు అర్హతలు లేక అందుకు సమానమైన ఉత్తర అర్హతలు గలవారిలో 36సంవత్సరాలలోపు వయసుగలవారు వారికి ప్రత్యేకించిన శాశ్వత కమిషన్ల కోసం దరఖాస్తులు పంపుకోవచ్చును. షార్టు సర్వీసు రెగ్యులరు కమిషన్ల కోసం లోగడ ఇంటర్వ్యూకు రానివారికి ప్రమాణపు ఖర్చులు ఇస్తారు.

నిర్ణీత దరఖాస్తు ఫారమును పూర్తిచేసి, పాస్‌పోర్టుసైజు రెండుఫొటోలను జతపరచి, వాటి రెండేసి పత్రులు 1961 ఆగస్టు 14వ తేదీలోగా అందేలోగా యీ క్రింది చిరునామాకు పంపాలి:- సాయుధదళాల వైద్యశాఖ డైరెక్టరు జనరలు, రక్షణ మంత్రిత్వ శాఖ, ఎఫ్ బ్లాకు, న్యూఢిల్లీ. దరఖాస్తు ఫారములు, ఇతర వివరాలు, పై చిరునామా నుంచి గాని జాతీయ సైనిక విద్యార్థి దళము శాఖ నుంచి గాని, స్థానిక సైనిక ప్రధాన కార్యాలయము వైద్యశాఖల నుంచి గాని తమపుట్టిన తేదీ, వైద్యఅర్హతలు, విశ్వవిద్యాలయం పేరు, రిజిస్ట్రేషన్ నెంబరు తెలియజేసి పొందవచ్చును. అభ్యర్థులు తమ చిరునామా వ్రాసిన 9"4" కవరును పంపితే దరఖాస్తు ఫారాలు అందులో పెట్టి పంపుతారు

పిరిజిస్ట్రేషను క్లినికల్ అసిస్టెంటు సివ్వు శిక్షణ పొందుతున్న వారు కూడా దరఖాస్తులు పంపవచ్చును. అయితే అట్టివారు శిక్షణ పూర్తిచేసిన తర్వాత సర్టిఫికేటు పంపితే వారిని ఎంచుకోడానికి పరిశీలిస్తారు.

రెండవఆసియాఆఫ్రికా మహాసభ

జరుపుటకు ఇండోనీషియా సన్నాహాలు

జకార్తా, జులై 7

ఆసియా ఆఫ్రికారాజ్యాల రెండవ మహాసభను జరుపుటకు ఈ సంవత్సరము చివర భాగములో ఇండోనీషియాలో ప్రాథమిక సమావేశం జరుపబడగలదని ఇండోనీషియా సంచార రాయబారి మాడమ్ సుపెనితెలిపారు.

ఆసియా ఆఫ్రికా రాజ్యాల తొలి మహాసభ 1955లో పశ్చిమ జావా రాజధాని బాండుంగ్‌లో జరిగింది.

శ్రీమతి సుపెని ఆసియా ఆఫ్రికా రాజ్యాల పర్యటించి ఈ మధ్యనే ఇక్కడికివచ్చింది. అన్నిరాజ్యాలు ఈ మహాసభను జరుపుటకు సుముఖంగానే ఉన్నాయని ప్రకటించింది.

1955లో జరిగిన ఆఫ్రికా ఆసియా రాజ్యాల మహాసభలో 25 దేశాలు పాల్గొన్నవి. ఈ మహాసభను సమావేశపరచిన రాజ్యాలు ఇండోనీషియా ఇండియా పాకిస్తాన్, బర్మా, సిలోన్.

కర్నూలు జిల్లాలో విద్యా సౌకర్యాలు

హైదరాబాద్, జులై 7

జిల్లా పరిషత్తు యేర్పడకముందు కర్నూలు జిల్లాలో 95 సెకండరీపాఠశాలలు, 15మాధ్యమిక పాఠశాలలు ఉండేవి. జిల్లా పరిషత్తు1960-61లో 25మాధ్యమిక పాఠశాలల్ని ప్రారంభించి 18 మాధ్యమిక పాఠశాలల్ని ఉన్నత పాఠశాలలుగా మార్చినది.

ఈ పాఠశాలల ప్రారంభానికై పరిజులు 84 వేల రూపాయల రొక్కమునూ, 128ఎకరాలభూమినిఇచ్చారు 1960-61 లో ధోన్‌లో బాలికలకై ఒక మాధ్యమిక పాఠశాల తెరువబడినది. ఇందుకు ధోన్ వాస్తవ్యులు శ్రీ కె. వెంకటచెట్టి 25 వేల రూపాయల విరాళమిచ్చారు. ఈ సంవత్సరం పెద్దపాడులో బాలికలకై మరొక మాధ్యమిక పాఠశాలను ప్రభుత్వంమంజూరు చేసింది.

1961-62 లో జిల్లా పరిషత్తు పత్తికొండ, కోయిలకుంట్ల, బనగానపల్లి, ఆళ్ళగడ్డ, మార్కాపురం, నందికొట్కూరులలో బాలురకు 25 మాధ్యమిక పాఠశాలలను, బాలికలకు 6 మాధ్యమిక పాఠశాలలను తెరచినది. 25 మాధ్యమిక పాఠశాలలు ఉన్నత పాఠశాలలుగా మార్చబడినవి. జిల్లా పరిషత్తు రు. 30 లక్షలవ్యయంతో 5వ ఉన్నత పాఠశాలాభవనాల నిర్మాణాన్ని మంజూరు చేసినది. పని జరుగుచున్నది.

ప్రాథమికవిద్య జిల్లా పరిషత్తు నాన్ సమితి బ్లాకులలో 347 ప్రాథమిక పాఠశాలలను 20 కి పైన హయ్యర్ ఎలిమెంటరీ స్కూళ్లను ప్రారంభించినది. 200 అంతకు పైన జన సంఖ్యగల ప్రతిగ్రామానికి ఒక పాఠశాలవున్నది. నాన్ సమితి బ్లాకులలో రు. 12.5 లక్షలవ్యయంతో 199 పాఠశాల భవనాల నిర్మాణాన్ని మంజూరుచేయబడినవి. నాన్ సమితి ప్రాంతాలలోని ప్రాథమిక పాఠశాలలలో జిల్లా పరిషత్తు 36 మధ్యాహ్న భోజన కేంద్రాలను తెరచినది.

స్థానికాభివృద్ధిపనులు: 1960-61లో అదివరకు మిగిలిపోయిన పనులు 50 కొత్తపనులు 7 పూర్తి చేయబడినవి. రు. 2,98,498 ఖర్చుచేయబడినవి.

గ్రామ ప్రణాళిక లలో రోడ్లు: 1960-61 లో 27పాతపనులు, 8కొత్త పనులు పూర్తిఅయినవి. రు. 1,42,690 ఖర్చుపెట్టబడినవి.

నీటి సరఫరాపనులకు ఈక్విలైజేషన్ ఫండ్: రు. 3.5 లక్షలు మంజూరయినవి. రు. 50 వేలు ఖర్చయినవి. 22 పనులు జరుగుతున్నవి. పంచాయతీ పనులకై ప్రభుత్వం రూ. 125 వేలను అదనముగా మంజూరుచేసింది. పనుల కార్యక్రమం వలన 204 పంచాయతీలకు లాభం కలిగినది. ఈపనులకై ప్రజలు రూ. 2.78 లక్షలను ఇచ్చారు.

బావుల సబ్సిడీ పథకం: ఈజిల్లాలో ఆహారోత్పత్తిని హెచ్చించుట కే మి, శాశ్వత కరువు నివారణకేమి ప్రభుత్వము 24 వందల బావుల త్రవ్వకానికై రు. 18లక్షలసబ్సిడిని కేటాయించినది. ఈబావులన్నీ త్వరలోనే పూర్తి కాగలవు. వీటికింద 10, 12 వేలఎకరాలకు నీటిపారుదల లభిస్తుంది.

విమానంలో మందు చల్లడం:- చీడ నిరోధ చర్యలను ప్రచారముచేసి, ప్రత్యక్షముగా చూపించుటకై 500 యెకరాల వరి, వేరుసెనగ పైరుపై రు. 6,000 ఖర్చుతో విమానములో మందు చల్లించబడినది. ఈ చర్య ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ప్రప్రథమైనది.

ద్వితీయ ప్రణాళిక కాలంలో, వ్యవసాయశాఖ అద్దెకొనుగోలు పద్ధతి క్రింద 75 ఆయిల్ ఇంజన్‌లను సరఫరా చేసినది. ఫలాభివృద్ధి పథకము క్రింద దీర్ఘకాలిక ఋణాల క్రింద రు. 1,69,740, స్వల్పకాలిక ఋణాల క్రింద రు. 2,525 యివ్వబడినవి. జీడిమామిడి అభివృద్ధి పథకము క్రింద రు. 12,800 ల వరకు అప్పులు యివ్వబడినవి. తుంగభద్రా ప్రాజెక్టు:— ద్వితీయ ప్రణాళిక కాలంలో ఆంధ్రా ప్రాంతంలో తుంగభద్రా ప్రాజెక్టు దిగువ కాలువపై రు. 55,53,758 ఖర్చు పెట్టబడినవి. 31-1-1961 నాటికి దిగువ కాలువ క్రింద, కర్నూలు జిల్లాలో లక్ష యెకరాల భూమికి నీటి పారుదల లభించినది

ఇంతవరకు యీ జిల్లాలోని తుంగభద్రా ప్రాజెక్టు ప్రాంతంలో నీటి పారుదల ప్రయోజనాలకై 15,828 యెకరాలు బుల్ డోజర్లతో బాగు చేయబడినవి. 4,920 ఎకరాలు ట్రాక్టర్లతో దున్నబడినవి. 1,28,169 ఎకరాలు. మనుషులచేత బాగుచేయబడినవి. తుంగభద్రా ప్రాజెక్టు ప్రాంతంలోని భూముల బాగుకై 31-1-61 నాటికి రు. 21 లక్షలు అప్పులు యివ్వబడినవి. సాగిలి సామర్థ్యం పెంపుదలకై రు. 25 లక్షలు యివ్వబడినవి. ఇదికాక విత్తనాలు, యెరువులు, వ్యవసాయ పరికరాల కొనుగోలుకై వ్యవసాయశాఖ రు. 3.5 లక్షలను పంపిణీ చేసినది. తుంగభద్రా ప్రాజెక్టు ప్రాంతంలో కావలసిన రైతులకు 81 హల్లికార్ వృషభాలు, 28 మురాపోతులు సరఫరా చేయబడినవి.

పంచాయతీ సమితుల నిర్వహణ

దేవరకొండ:— దేవరకొండ సమితిలో 88పంచాయతీలలో 41స్పెషియర్లు, 85 డస్టర్లు వున్నవి. వీటిమొత్తం ఖర్చు రు. 10,000. ఇది పంచాయతీ సొమ్ము నుంచి ఖర్చుపెట్టబడినది. ధోన్:-ధోన్ పంచాయతీ సమితికి మంజూరయిన 174 సబ్సిడీ బావులలోను 40 వెనుకబడిన తరగతులకు, 20 షెడ్యూల్డు కులాలు, జాతులకు మంజూరయినవి

జలదుర్గంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాపనకయి జలదుర్గం వాస్తవ్యులు శ్రీ కాసుల నాగయ్యసెట్టి రు. 10,000లు విరాళమిచ్చారు. ఇందునిమిత్తమే శ్రీమతి ఎ. సుబ్బలక్ష్మమ్మ 2 ఎకరాల భూమిని విరాళమిచ్చారు.

గిద్దలూరు:- 1960-61లోగిద్దలూరు సమితిలో 2691 మణుగుల ఉత్తమ విత్తనాలు, 1982 మ. రసాయన ఎరువులు సరఫరా చేయబడినవి. 67 యెకరాలలో ఫలవృక్షాలు నాటబడినవు. సగం విరాళం ప్రాతి పదికపై 11 అబోతులు, 852 పోతు పశులు సరఫరా చేయబడినవి. 4 పశువుల ప్రథమ చికిత్సా కేంద్రాలు, 23యువక మండలులు, 4 ప్రసూతి శిశుసంరక్షణ కేంద్రాలు తెరువబడినవి. కాంచీపల్లిలో ఒక కుట్టుపని సహకార సంఘం, దిగువ మెట్టలో ఒక సహకార, సమష్టి వ్యవసాయ సంఘం యేర్పడినవి. 50మైళ్ల కచ్చారోడ్డు, 5 మైళ్ల పక్కారోడ్డు నిర్మింపబడినవి, 150 బావులు త్రవ్వకానికై సబ్సిడీయివ్వబడినది, హరిజన వాడలో 10 మంచినీటి బావులు త్రవ్వబడినవి, 5 గ్రామాలలో ప్రాథమిక పాఠశాలల పిల్లలకుమధ్యాహ్న భోజనములు పెట్టబడినవి

సహాయక గ్రాంట్ల పథకం క్రింద ప్రభుత్వం గ్రామీణ ప్రజల సౌకర్యాలకై గ్రామీణులలో తలకు 25 న. పైచొప్పున రూ 83,619 లను నాలుగు 3 నెలల వాయిదాలలో మంజూరు చేసినది.

ఆదిలాబాద్‌లో 60 పారిశ్రామిక సహకార సంఘాలు

4 సంవత్సరాల్లో 168 వేల రుణ సహాయం లభింపజేయబడిందని వాణిజ్య, పరిశ్రమలశాఖ అసిస్టెంటు డైరెక్టర్ వెల్లడి

ఆదిలాబాదు, జులై 7

1960-61లో ఆదిలాబాదు జిల్లాలో వాణిజ్య పరిశ్రమల శాఖ చేసిన పనులను సమీక్షిస్తూ జిల్లాలో 60 పారిశ్రామిక సహకార సంస్థలు పనిచేయుచున్నవని, కుటీర లఘుపరిశ్రమల అభివృద్ధికై గత నాలుగు సంవత్సరాల్లో రు. 1,68,000 ఋణమివ్వబడిందని ఆదిలాబాదు జిల్లా వాణిజ్య, పరిశ్రమల అసిస్టెంటు డైరెక్టర్ వెల్లడించారు.

వాణిజ్య పరిశ్రమల శాఖ నిర్మల్‌లో ప్రాంతీయ గ్రామీణ పరిశ్రమల శిక్షణా కేంద్రాన్ని, ఉట్నూరులో గ్రామీణ ఆర్టు, క్రాఫ్టు పరిశ్రమల కేంద్రాన్ని, లక్సెట్టిపేట బ్లాకు మంచిర్యాలలో గ్రామీణ కమ్యూనిటీ వర్కుషాపును వాణిజ్య పరిశ్రమల శాఖ నిర్వహించుచున్నదని ఆయన తెలిపాడు.

1960-61లో వివిధ వృత్తులకు చెందిన 100 మందికి శిక్షణ యివ్వబడింది. వారికి నెలకు రు. 30 స్టయిఫండు కూడ ఇవ్వబడింది.

నిర్మల్ బొమ్మల పరిశ్రమ నిమిత్తమై రు. 8000 ఖర్చుతో నిర్మించిన భవనములో కామన్ కేంద్రము స్థాపించుట జరిగింది. నిర్వాహక సిబ్బందికి రు. 1,500 కూడ మంజూరు చేయబడినవి.

చిన్నూరులో పెరిపెటిక్ డెమాన్‌స్ట్రేషన్ పథకానికి 1960-61లో ప్రభుత్వము రు. 17,012 మంజూరు చేసింది. ఈ మొత్తము నీళ్ళు చారమును ఉత్పత్తి చేయుటకు ఉద్దేశింపబడింది. అదే సంవత్సరము ఆదిలాబాదుజిల్లా బ్లాకు ప్రాంతంలో 6 కుట్టుపని కేంద్రాలు పని చేయుచుండినవి. ఈ కేంద్రాల్లో 142 గురు స్త్రీలకు కుట్టుపని, దుస్తుల తయ

హైదరాబాద్ పిలుపు

మీ బాధల నివారణ కొరకు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతిని

సంప్రదించండి.

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, మతిభ్రమ, హిస్టీరియా, మధుమేహము, లుకోడర్మా, బోదకాళ్ళు, భగందరవ్యాధి, ఉబ్బసము, మూలవ్యాధి, సినస్ మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు-

హైద్రాబాదు నందు ప్రతి నెల 10 వ తేదీ (ఉ॥ 10-0 నుండి 1-0 గం॥ మరియు సా॥ 4-0 నుండి 7-30గం॥) 11 తేది ఉ॥ 7-30 నుండి 12-30, సా॥ 4-0 నుండి 6-0 గం॥ తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్. (ఫోన్: 5591) పై సమయముల గమనించి వారి సలహాపొందండి.

నిర్ణీతశాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA Pharmacy, Jullundur City (India)

టార్పాలిన్స్

వర్షాకాల భద్రతకు లభింపగలవు.

DAISY TRADING CORPORATION,
Post Box No. 3185,
BOMBAY- 3,
Gram: 'Prooftalp',
Tel. C/o. 20757

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

ఆదివారం, జులై 9

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తిరంజని (విజయవాడ నుండి కేంద్రం), 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 "అమరవాణి" సంస్కృత కార్యక్రమం, 7-30 శ్యామలాదేవి, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్ట్యూన్స్, 8-35 సుబద్ధసంగీత్, 8-45 పిల్లలకు పాటలు, 9-00 'బచ్చోంకేలియే', 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, 1-45 విరామ సంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 జానపదగీతం, 3-00 తరుణభారతి యువజనుల కార్యక్రమము, 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి" నాటిక, 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు లలితసంగీత్, 7-30 కర్మఫల్ నాటిక (హిందీ) మాతృక: టాగూర్ హిందీ అనుసరణ: ఆర్. సి. తివారీ, 8-00 చిత్రసీమ, 8-30 అలీఅక్బర్ ఖాన్: సరోద్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఆంగ్లంలో, 9-45 శ్యామలాదేవి, 10-00 అలీ అక్బర్ ఖాన్: సరోద్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 9-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 కె. చెంద్రమౌళి నేతి శ్రీరామశర్మ: వయొలిన్, కె. ఎస్. లక్ష్మీనారాయణన్: మృదంగం, 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతం, 2-20 హైదరాబాదు ఎ వలె. 4 00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 కె. చంద్రమౌళి, 8-00 హైదరాబాద్ ఎ వలె, 9-15 రాగలహరి, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తిరంజని: త్యాగరాజ కీర్తనలు, 6-55 ప్రసార విశేషాలు, 7-00 తె-వా, 7-15 అమరవాణి (హైదరాబాదునుండి రిలే) 7-30 త్యాగరాజ కృతిసమామ్నాయం: 7-45 సంగీతశిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 పాలవెల్లి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 సుస్వర శివరామ్, 1-00 అలీ అక్బర్ ఖాన్: సరోద్, 1-30 లలిత సంగీతం: కోలవెన్ను వెంకటేశ్వరరావు, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

3-00 తరుణభారతి (హైద్రాబాదు నుండి రిలే). 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కల్పలత-శ్రోతలుకోరిన పాటలు, 8-00 ఎస్.సి. హెచ్. కృష్ణమాచార్యులు: వయొలిన్, దండమూడి రామమోహనరావు: మృదంగం, 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీతం: కోలవెన్ను వెంకటేశ్వరరావు, 9-30 ఆంగ్లంలో, 9-45 వాద్య సంగీతం, 10-00 సుస్వర శివరామ్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, పబ్లిక్ వర్క్స్ శాఖ

ఎలక్ట్రికల్ ఇంజనీర్ (జనరల్) కార్యాలయం
ఆంధ్ర ప్రదేశ్, హైద్రాబాద్.

టెండరు ప్రకటన

పని పేరు	అంచనా మొత్తం	కంట్రాక్టు మొత్తం	2½% బయానా ధనం డిపాజిట్టు
	రు.	రు.	రు.
హైద్రాబాదు సనత్‌నగర్‌లోని పారిశ్రామిక ఎస్టేట్లలో 5 వ దశ క్రింద 2 "ఎ" నమూనా, 10 "బి" నమూనా, 6 "సి" నమూనా ఫ్యాక్టరీలలో విద్యుద్దీపాలు మొదలైన వాటిని అమర్చుట.	75,750	66,650	1,667

కంట్రాక్టుయొక్క యితర పరతులనూ, టెండరు పట్టీల ప్రతులను హైద్రాబాదులోని ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (జనరల్) కార్యాలయం నుంచి పొందవచ్చును. అందుకుగాను పట్టీల ఖరీదుక్రింద రు. 10-20 లను యేదైనా ప్రభుత్వ ట్రెజరీలో "పి. డబ్ల్యు. చెల్లింపులు, III యితర చెల్లింపులు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పి. డబ్ల్యు. డి. ఎలక్ట్రికల్ ఇంజనీర్ జనరల్ డివిజన్ ఖాతాకు వసూళ్ళు" అనే పద్దుకు జమకట్టి చలాను తీసుకొని దానిని పై కార్యాలయంలో దాఖలుచేయవలెను.

నీలువేసిన టెండర్లను యీ క్రింద సంతకంచేసినవారు 1961 ఆగస్టు 1 వ తేదీ సాయంత్రం 3 గంటలవరకు స్వీకరించి అదేరోజున వాటిని తెరుస్తారు.

టెండరు పట్టీలు 1961 జూలై 31 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు విక్రయించబడతాయి.

(సం) ఎం. ఏ. సత్తార్,
ఎలక్ట్రికల్ ఇంజనీరు (జనరల్) హైద్రాబాద్.

నేషనల్ సేవింగ్స్ స్టేట్

అడ్వైజరీ బోర్డుసభ్యత్వానికి శ్రీమతి దేలబహ్మా రాజీనామాఇచ్చినందువల్ల ఆమెస్థానే శ్రీమతి సంగంలక్ష్మీబాయి యం. పి. ని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

నల్గొండ జిల్లాలో నీటిపారుదల సౌకర్యాల అభివృద్ధి

నల్గొండ, జులై 7

నల్లగొండ జిల్లాలో మూసీ ప్రాజెక్టు నిర్మాణాన్ని ముగించడానికై 1961-62 వ సంవత్సరంలో రు. 11.51 లక్షలు ఖర్చు చెయ్యడానికి రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టింది. ఇది మధ్యరకం ప్రాజెక్టు.

సూర్యాపేట తాలూకాలో సోలీపేట సమీపంలో మూసీనదికి అడ్డంగా యీ ప్రాజెక్టు నిర్మిస్తున్నారు. హైద్రాబాదు-మచిలీపట్నం జాతీయ రహదారిలోని నకిరేకల్ కు ఇది 8 మైళ్ళ దూరంలో ఉంది. ఈ ప్రాజెక్టుఅంచనా వ్యయం రు. 2.15 కోట్లు. వర్షాభావ ప్రదేశాలలోని సుమారు 33,000 ఎకరాలకు దీని వల్ల నీటి పారుదలసౌకర్యం లభిస్తుంది. ఈసంవత్సరంలో బహుళారీని నిర్మాణం పూర్తవుతుంది. ఈ వెలలో 18 000 ఎకరాలమేరకు నీటిపారుదల చేయడానికి తలపెట్టబడింది.

భూములను సాగుకు లాయకుచేసుకునే నిమిత్తం ఋణాలు ఇవ్వడానికి యీ సంవత్సరం రిజెర్వ్యాళ్ళు రు. 5 లక్షలు కేటాయించింది. గ్రామీణ సహకార పరపతి సంఘాలద్వారా కూడా ఋణాలక్రింద రు. 25 లక్షల మొత్తం పంపిణీ చేయబడుతుంది.

సెకండరీ విద్య: జిల్లా పరిషత్తుకు బదిలీచేసిన ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ వ్యయం క్రింద 1961-62 వ సంవత్సరంలో నల్గొండ జిల్లా పరిషత్తుకు రాష్ట్ర ప్రభుత్వం రు. 2. 39 లక్షల శాశ్వతాలిక అడ్వాన్సు బోధన గ్రాంటు ఇచ్చింది. 1961 మార్చి 31వ తేదీనాటికి జిల్లాపరిషత్తు నిర్వహణలో 14 ఉన్నత పాఠశాలలు, 54 మాధ్యమిక పాఠశాలలు ఉన్నాయి.

1961-62 వ సంవత్సరంలో యీ జిల్లాలో 21 మాధ్యమిక పాఠశాలలూ, 14 కొత్త ఉన్నత పాఠశాలలు పరిషత్తు తెరుస్తుంది. మిర్యాలగూడెంలో ఒక బాలికోన్నత పాఠశాలను తెరుస్తున్నారు. రాజాపేట, మునగాల, వెల్మిడేడు, దిండి, నోముల, గుడిపల్లి, మఱిగూడ, పెద్ద అడ్డర్లపల్లి, సూర్యాపేట, పునుగోడు, ఆత్మకూరు, తిమ్మాపూర్, పోచంపల్లి, (భూదాన గ్రామం)లలోని మాధ్యమిక పాఠశాలలను, మిర్యాలగూడెములోని బాలికల మాధ్యమిక పాఠశాలను ఉన్నత పాఠశాలలుగా పైగ్రేడుకు పెంచారు. ఈ విధంగా జిల్లా పరిషత్తు పాఠశాలల సంఖ్య 80 నుంచి 101 కు పెరిగింది. వీటిలో 61 మాధ్యమిక పాఠశాలలు, 40 ఉన్నత పాఠశాలలు.

గ్రంథాలయాల అభివృద్ధి: నల్గొండ జిల్లాలో గ్రంథాలయముల అభివృద్ధికై, స్థానిక గ్రంథాలయ సంస్థకు 1961-62 వ సంవత్సరంలో రు. 18,000 లు మంజూరుచేశారు. జిల్లా కేంద్ర గ్రంథాలయానికి అదనముగా పుస్తకాలు తెప్పించడానికి తలపెట్టారు. ఒక పఠనాలయాన్ని కూడా నిర్మిస్తారు. మిర్యాలగూడెం, సూర్యాపేట, భువనగిరిలో పనిచేస్తున్న జిల్లా కేంద్ర గ్రంథాలయశాఖలను కూడా అభివృద్ధి పరుస్తారు.

మంచినీటి సౌకర్యం: కేవలం మంచినీటి సౌకర్యాల విస్తరణకుగాను ఖర్చుచేయడానికై కేంద్ర గ్రాంటులో నుంచి మొదటి దఫాగా నల్లగొండ జిల్లా పరిషత్తుకు రు. 33,000 లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ విషయంలో జిల్లా పరిషత్తుచేసికృషినిబట్టి ముందు అదనముగా గ్రాంటులు ఇవ్వడం జరుగుతుంది.

ఒకే సంవత్సరంలో నల్గొండ జిల్లా పరిషత్తు 166 మంచినీటి బావులు నిర్మించింది.

మలేరియా నిరోధక కేంద్రాలు

హైద్రాబాదు, జులై 7

నిజామాబాదు, నిర్మల్, వరంగల్ లలోని మలేరియా నిరోధక యూనిట్లు 1961 ఏప్రిల్ 1 వ తేదీ నుంచి మరో ఆరు నెలల పాటు పనిచేయడానికి ప్రభుత్వం మంజూరీ ఇచ్చింది.

కేశవాపురంలో ప్రాథమిక పాఠశాల

కేశవాపురం, జులై 7

కేశవాపురం పంచాయతీ సమితి గ్రామస్థులు నిర్మించిన ప్రాథమిక పాఠశాలా భవనానికి ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి యీ నెల 1 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో ఆయన గ్రామస్థులకు విద్య యొక్క ప్రాముఖ్యతను గురించి చెప్పారు ప్రభుత్వముతో సహకరించి నిర్బంధ విద్యాధికారాన్ని విజయవంతం చేయవలసిగా శ్రీ రంగారెడ్డి గ్రామ ప్రజలను విజ్ఞప్తిచేశారు. జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ భోజ్ రెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

కూకట్‌పల్లిలో వనమహోత్సవము

కూకట్‌పల్లి, జులై 7

గ్రామ పంచాయతీ తరఫున నిన్న వనమహోత్సవము జరుపబడెను. యీ వుత్సవమునకు వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టరు శ్రీ టి. వి. రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భములో పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ కె. పరమయ్య మాట్లాడుతూ వృక్షములే మానవ జీవనోపాధియని, వృక్షములు పెంపకము యెంతో అవసరమన్నారు. శ్రీ టి. వి. రెడ్డి మాట్లాడుతూ ఇట్టి వృక్షములు నాటుటవలన బాలురకు ఎంతో ఉపయోగపడ గలవన్నారు. ఉదాహరణగా నేటి బాలురు భావి పౌరులు అనునట్లు యీనాడు చెట్లు నాటడము ముందు అవి ఎంతో ఉపయోగపడగలవని పేర్కొన్నారు. తర్వాత స్థానిక సర్‌పంచ్ యం. రాంచందర్ రావు ప్రసంగిస్తూ వృక్షములు నాటుట యెంతో సులభము కాని వాటిని పెంచుట ఎంతో కష్టము కనుక పెంచగలిగినన్ని మొక్కలు నాటుట మంచిదన్నారు.

తర్వాత శ్రీమతి రాణికుముదినీ దేవి గ్రామస్తులు బాలురు మరియు ఇతరులు వచ్చి ఈ ఉత్సవములో పాల్గొన్నందుకు ధన్యవాదాలు చెప్పారు. శ్రీ టి. వి. రెడ్డిచే పంచాయతి భవనమునందు కొబ్బరి చెట్టు మొక్క నాటుటతో ఉత్సవము ప్రారంభమైనది.

శ్రీమతి రాణికుముదినీదేవిచేతివానంద కుష్ఠురోగ సెంటర్ వద్ద కొబ్బరిచెట్టు మొక్క నాటబడినది. అనంతరము అహూతులకు అల్పాహారవిందు చేయబడినది.

ఇబ్రహీంపట్నంలో వన మహోత్సవం

ఇబ్రహీంపట్టణం, జులై 7

హైద్రాబాదు జిల్లా కలెక్టరూ, డిప్యూటీ డెవలప్ మెంటు కమీషనరు శ్రీ బి. ప్రతాపరెడ్డి కలిసి యీ నెల ఒకటవ తేదీన ఇబ్రహీంపట్నం తాలూకాలోని గ్రామాలలో పర్యటించి, గ్రామస్థులకు పనిచూపడానికి తలపెట్టిన పైలట్ ప్రాజెక్టు పథకం క్రింద జరిగిన పనిని పరిశీలించారు. ఈ పర్యటనలో వనమహోత్సవం సందర్భముగా వారు కొంగర, తుక్కుగూడ, నద్నూర్ లలో మొక్కలు నాటారు.

ప్రధానోపాధ్యాయులకు అక్కౌంట్ పెట్టు

హైదరాబాదు, జులై 7

సెకండరీ మరియు శిక్షణ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయినులకు అక్కౌంటు పెట్టు, ఆంధ్రప్రదేశ్ గెజెటు గత మే 4 వ తేదీ సంచికలో పేర్కొన్న కేంద్రాలలో 1961 జులై 27, 28 వ తేదీలలో జరుగుతుంది.

అభ్యర్థులకు సూచనలు తదితర వివరాల కొరకు ఆంధ్రప్రదేశ్ గెజెటులో త్వరలో ప్రకటించబడనున్న యీ పరీక్ష టైమ్‌టేబుల్‌ను చూడవలెను.

.....

ఢిల్లీలో యునైటెడ్ కింగ్డమ్ వాణిజ్యశాఖ కమీషనరు

లండన్, జులై 7

లండన్‌లోని వాణిజ్య మండలిలో-టారిఫ్-దిగుమతుల విధానం విభాగములో అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ ఆర్. ఫెల్ ఢిల్లీలో యునైటెడ్ కింగ్‌డమ్ వాణిజ్యశాఖ కమీషనరుగా నియమితులైనారు. ఆగస్టులో ఢిల్లీకివస్తారు.

.....

కాంగ్రెసు సోషలిస్టు ఫోరం రాష్ట్రశాఖ

హైద్రాబాదు, జులై 7

కేంద్ర గనులు మూలధనాల మంత్రి శ్రీ కె. డి. మాలవ్యా శ్రీ ఎల్. ఎం. మిశ్రా అఖిలభారత స్థాయిలో నెలకొల్పిన కాంగ్రెసు సోషలిస్టు ఫోరంకు చెందిన రాష్ట్రీయ శాఖను యిక్కడ యేర్పాటు చేయుటకు కృషి జరుగుతున్నది.

కాంగ్రెసు పక్షానికిచెందిన ప్రముఖ శాసన సభ్యులు, విద్యాధికులు, యీ శాఖను నెలకొల్పుటకై ప్రయత్నిస్తున్నారు దీనిని శ్రీమతిఇందిరా గాంధి ప్రారంభిస్తారని యీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షత వహిస్తారని తెలుస్తున్నది.

జోగిపేట రైతుల విజ్ఞానయాత్ర

జోగిపేట, జులై 7

ఆంధ్ర జిల్లాలలో వివిధ ప్రాంతాలందు, వ్యవసాయ, పశుసంవర్ధక విషయములలో జరుగుచున్న ప్రగతి కార్యక్రమాలను అవగాహన చేసుకొనుటకు గ్రామ సహాయక శిక్షణ పొంది, అభ్యుదయ భావాలు కలిగిన 30 మంది రైతు ప్రతినిధులుఆంధ్రదేశాల్లో 15 రోజులపాటు పర్యటించుటకు నిన్న యిక్కడినుంచి బయలుదేరి వెళ్ళారు ఈ పర్యటనకార్యక్రమాన్ని జోగిపేట పంచాయతీ ఏర్పాటు చేసింది.

టెండర్ నోటీసు

నల్గొండ జిల్లా, హుజూర్‌నగర్ పంచాయతీ సమితి మరియు దాని క్రింద పనిచేయు సంస్థలకు కావలసిన ఫర్నిచర్ సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

ఈ టెండర్లు 1961 జూలై 15 వ తేదీ సా॥ 3-00 గం॥ల వరకు తీసికొని అదేరోజు తెరువబడును.

పూర్తి వివరములు యీ కార్యాలయమునుండి పనిచేయు రోజులలో పొందవచ్చును.

వివిధ రకముల కుర్చీలు	...	25
,, సైజుల టేబిల్స్	...	16
,, సైజుల స్టూల్స్	...	12
,, సైజుల బెంచీలు	...	6
,, రకముల అలమారాలు	...	9
,, సైజుల రాక్స్	...	8
చెక్క పెట్టెలు	...	6
సైన్‌బోర్డులు	...	3

జి. సుధాకర్ రెడ్డి,
బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, హుజూర్‌నగర్.

17 వ సంయుక్త వారం!

జెమినీ వారి

ఘుంఘుట్
(హిందీ)

తా: వీనారాయ్, ఆపాపరేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగ, కన్హయ్యలాల్, మినో ముంతాజ్.

బసంత్- హైద్రాబాద్
(కాచిగూడబస్‌స్టాండ్ వద్ద.)

(Bahar) ప్రతి రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

6 వ మహత్తర వారం

బాల్యస్నేహమును భక్తిరసముగా చిత్రించిన పౌరాణిక చిత్రం.

తా॥ కన్నాంబ, సి. యస్. ఆర్, రఘురామయ్య, ముక్కామల

సాగర్- హైద్రాబాద్.
ఆటలు: 2-30, 6-00, 9-30

అలంకార్- సికింద్రాబాద్
ఆటలు: 2-45, 6-00, 9-30

రామా- వరంగల్.

జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల

24 వ సంయుక్త వారము!

ప్రసాద్ ప్రొడక్షన్స్:

ససురాల్

సంగీతం:- శంకర్ జైకిషన్

రాయల్- హైద్రాబాద్

ప్యారడైజ్- సికింద్రాబాద్
ఆటలు: 3-00, 6-15, 9-30.

11 వ వారం:
రమేష్- నిజామాబాద్

10వ వారం: రీగల్ లాతూర్.

7 వవారం!
చంద్రకాంత్ లక్ష్మి
రాయ్‌చూర్. నాందేడ్.

4 వ వారం!
సైదియా- బారంగాబాద్

—ప్రసాద్ పిక్చర్స్ విడుదల.

(Trupix)

నేటి రాత్రి నేటి రాత్రి

కుటుంబములకు ఉత్తమ వినోదగా గాధ పొగడబడినది
ఇంపైన పాటలు, అద్భుత సాహసకృత్యములు
కె. పి ఆర్. ప్రొడక్షన్స్ వారి

కన్న కొడుకు
(తెలుగు)

తా॥ జగ్గయ్య, దేవిక, రామకృష్ణ, కృష్ణకుమారి, రాజశ్రీ, రమణారెడ్డి, బాలకృష్ణ పేరిశెట్టి.

దర్శకత్వం: కృష్ణారావు. నిర్మాతలు: K. ప్రభాకరం & M S. బాబు.

దీపక్ మహల్ హైద్రాబాద్ | మినర్వా సికింద్రాబాద్ | లక్ష్మి వరంగల్

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30.

(Nima) —పూర్ణా విడుదల.

గాంధిసాగర్ ఆనకట్ట

514 మీటర్లు పొడవు. 65 మీటర్లు ఎత్తు

(మధ్య ప్రదేశ్/రాజస్థాన్ పొలిమేరయందు)

87,000 టన్నులకు మించి

ఎసిసి సిమెంటు ఉపయోగించబడినది

ACC ది ఎసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్
ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్



ACC-568 EVEREST

ఢిల్లీకి పాకిస్తాన్ పునరావాస మంత్రి ఆగమనం

న్యూఢిల్లీ, జులై 7

పాకిస్తాన్ పునరావాసశాఖమంత్రి శ్రీ కె. ఎమ్. షేక్ నిన్న కలకత్తా నుండి యిచటికి విచ్చేశారు. ఢిల్లీని దర్శించుట సంతోషకరంగా యుందని కొద్దికాలమే యిచటయున్న అతడు వంతము కాగలదని ఆయన యిచటికి రాగానే అభిప్రాయ పడ్డారు. రేపు ఆయన ప్రధానమంత్రి శ్రీ నెహ్రూను కలిసి చర్చలు జరుపుతారట.

8 వ సంయుక్త వారం!
మధ్యాహ్నము సినీలేఖలకు సమర్పించు
జూపిటర్స్:
కత్తి పట్టిన రైతు
తా: ఎమ్. జి. రామ్‌చంద్రన్, వల్మిని, రాజసులోచన, నంబియార్, తంగవేలు, ఎం. వరోజ, టి. మధురం
రీగల్ రాహత్
హైదరాబాద్ ముషీరాబాద్
మరియు
సెలెక్ట్- బొల్లారం
ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥
అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

9 వ సంయుక్త వారం!
సిందూర్ ఫిల్మ్స్ సమర్పించు
ఎవరు దొంగ?
తా: బి. సరోజాదేవి, ఉదయకుమార్, వీరప్ప
జగత్ రామేశ్వ
హైదరాబాద్ లాలగూడ
హైహింద్ సూర్యాపేట్
ఆటలు: 2-30, 6-0, 9-30.
త్వరలో
రీగల్- హైదరాబాద్
—ఉదయశ్రీ పిక్చర్స్ విడుదల.

కువైత్ స్వాతంత్ర్యాన్ని అన్ని దేశాలు గౌరవించాలి

భద్రతా మండలికి బ్రిటన్ ముసాయిదా తీర్మాన సమర్పణ

న్యూయార్కు, జులై 7

కువైత్ స్వాతంత్ర్యమును, సరిహద్దులను అన్ని దేశాలు గౌరవించాలని, అరబ్ లీగ్ యెట్టి నిర్మాణాత్మక చర్యలు తీసుకున్నా అభిలషణీయమే నని పేర్కొంటూ బ్రిటన్ నిన్న అధ్యక్షరాజ్య సమితి భద్రతా సంఘానికి ఒక ముసాయిదా తీర్మానాన్ని సమర్పించింది.

కువైత్ పరిస్థితులను భద్రతా మండలి పరిశీలిస్తుండాలని, కువైత్ వివాదంతో సంబంధమున్న దేశాలన్నీ అచట శాంతి యేర్పడుటకు తోడ్పడాలని ఆ తీర్మానంలో కోరబడింది.

ఇరాక్ తన విధానాన్ని అమలు పరచుటలో శాంతియుత మార్గాల ద్వారానే కృషిచేయుట కంగీకరించాలని, కువైత్ స్వాతంత్ర్యమునకు ప్రమాదములేదని దాని పాలకుడు భావించిన తక్షణమే బ్రిటన్ సేనలు ఉపసంహరింపబడతాయని ఆ తీర్మానములో పేర్కొనైనవి.

కువైత్‌లో శాంతియుత వాతావరణాన్ని కల్పించు అవశ్యకతను భద్రతామండలి గమనించాలని కూడ తీర్మానంలోయుంది.

...—

నిర్వాసితుల చరాస్తులు

భారత, పాకిస్తాను ప్రతినిధుల మధ్య సంభాషణలు

కలకత్తా, జులై 7

భారత, పాకిస్తాను దేశాల చరాస్తుల, బ్యాంకింగు ఒప్పందాన్ని గురించి చర్చించేందుకుగాను భారత, పాకిస్తాను దేశాల పునరావాస కల్పన శాఖామంత్రులసమావేశంకలకత్తాలో ప్రారంభమయింది.

పాకిస్తాను ప్రతినిధి వర్గానికి పాకిస్తాను పునరావాస కల్పన, నిర్మాణాల శాఖామంత్రి, లెఫ్టినెంట్ జనరల్ కె. ఎం. షేఖ్, భారత ప్రతినిధి వర్గానికి భారత పునరావాస కల్పన శాఖామంత్రి, శ్రీ మెహర్ చంద్ ఖన్నా నాయకులు.

ఉభయ దేశాల మంత్రులూ ప్రారంభ సంభాషణలు జరిపిన అనంతరం, కార్యదర్శుల స్థాయిలోచర్చలు సాగాయి. ఉభయదేశాల మంత్రులూ తిరిగి సమావేశమవుతారు.

వెంకటగిరి ప్లాకులో నిర్బంధోచిత విద్యాపథకం

అదనముగా 22 వేల ఖర్చుకాగలదని అంచనా

వెల్లూర్, జులై 7

నిర్బంధోచిత ప్రాథమిక విద్యా పథకము క్రింద వెంటగిరి సమితిలో 9284 గురు పిల్లలు పాఠశాలలకు పోవుట ప్రారంభిస్తారు. పథకం క్రింద అదనముగా పాఠశాలల్లో ప్రవేశించు విద్యార్థుల నిమిత్తం 25గురు కూడన ఉపాధ్యాయులుకూడ నియమించబడతారు ఉపాధ్యాయుల వేతనము, పనివస్తు కృతికై నిర్బంధ పథకం క్రింద రు 18 995 వెచ్చించాల్సి యుంటుందని అంచనా వేయబడింది. లోధనా పథకాల నిమిత్తము మరో 3,760 రూపాయలు ఖర్చు అవుతుందట.

ద్వితీయ ప్రణాళికాంతమున వెంకటగిరి ప్లాకులో 110 పాఠశాలలుండినవి. తృతీయ ప్రణాళికా కాలంలో యీ సంఖ్యను ద్విగుణీకృతం చేయ సంకల్పించబడింది. ప్రభుత్వ సహాయముతో 4 మధ్యాహ్న భోజనపథక కేంద్రాలు యీప్లాకులో పనిచేయుచున్నవి. యీ సంవత్సరం అదనంగా 4 లేక 6 భోజనపథక కేంద్రాలు స్థాపించబడును. వీటి నిమిత్తంగ్రామాలమండి ధాన్యం సేకరించబడుచున్నది. స్థానిక మహిళామండలికూడ యింతవరకు ఒక వేయిరూపాయలు సేకరించింది. శ్రీమతి కె. రుక్మిణమ్మ, శ్రీమతి టి. రామలింగేశ్వరమ్మ ప్రాథమిక విద్యావారసందర్శనమున నిధిసేకరణోద్యమాన్ని ఆరంభించి యీమొత్తాన్ని సేకరించారు. మంగళగిరిలో 200 సర్వోదయ పాత్రలు పంపకంచేయబడినవి. త్వరలోనే మరో 800 ప్రజలకు యివ్వబడుచున్నట్లు తెలిసింది.

—

కువైత్‌లో అవాంతర పరిస్థితి

చెలిగ్రాములపై సెన్సార్ విధింపు

న్యూఢిల్లీ, జులై 7

కువైత్‌లో ప్రస్తుతపు అత్యవసర పరిస్థితి దృష్ట్యా కువైత్ పరిపాలకులు కువైత్‌నుండి వచ్చే, కువైత్‌కు పంపే తంతి వార్తలపైనా, అంతర్జాతీయ టెలిఫోన్ కాలుపైనా 1961 జులై 1వ తేదీనుండి సెన్సార్ నిబంధనలు విధించారని సముద్రాంతర కమ్యూనికేషన్ల సర్వీసు డైరెక్టరు జనరల్ తెలియ జేస్తున్నారు.

నేడే చూడండి!
"రైజ్ జాబాన్రా,"
"గూంజ్ ఉఠీ షహనాయ్"
కర్మాతలచే గ్రామీణ జీవితాన్ని తెలియపరుస్తూ మనస్సును కరగించే ప్రేమ గాథ...
శ్రీ ప్రకాశ్ పిక్చర్స్ వారి
ప్యాసే పంఛీ
తా: మహమూద్, అమిత, ఆఘా, డేవిడ్.
దర్శకత్వం: హార్ కుశ్ భట్
సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ
ప్రభాత్ హైదరాబాద్
శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
ఇతర రోజులలో 2 ఆటలు: 6-30, 9-30.
—ఫెమస్ పిక్చర్స్ విడుదల.

4 వ సంయుక్త వారం!
చలనచిత్రరంగానికి ఉత్తమనటులు అశోక్‌కుమార్, సకీల నటించిన అడుగడుగునా అనుమానాస్పదములతో ఆకర్షణీయ సాంఘిక గాథ.
వారంట్
(వయోజనులకు మాత్రం)
సంగీతం: రోషన్.
లిబర్టీ- లక్షిర్‌బాగ్.
ప్రకాష్- మంగళ్‌హాట్.
ప్రతి రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
మరియు
గుల్జార్ - పురంగాబాద్
—అన్నపూర్ణ విడుదల.
(Nima)

కామారెడ్డి పంచాయత్ సమితి

1960-61 సంవత్సరములో సాధించిన ప్రగతి

(మా. వి.)

నిజామాబాదు, జులై 7

కామారెడ్డి పంచాయత్ సమితి 1960 61 అభివృద్ధి కార్యక్రమములు ఇలాయున్నవి:

1565 మంచి రకమైన విత్తనములు, 24650 రసాయన ఎరువులు, 264 పౌండ్ల సల్ఫర్, 28 వ్యవసాయ పనిముట్లు పంచబడినవి. 60 డిమాను స్ప్రేయర్ ప్లాటులో 284 ఎరువులు తయారుచేయు విధము చూయించబడ్డది. జపాన్ పద్ధతి క్రింద 480 ఎకరములు సాగులోనికి తీసుకరాబడినవి.

పదు కొత్త బావులు, పదు పాత బావుల మరమ్మతుకు 16 మేలు, లిఫ్టు ఇరిగేషన్ పథకముక్రింద పదమూడు మందికి రాట్ల నిమిత్తము 8495 రూ., సబ్‌సిడీ బావులు 54 టి మంజూరు లివ్వబడినవి. వ్యవసాయశాఖ వారు ఒక పాత బావి మరియు ఒక కొత్త బావి మరమ్మతులకు, వాల్గురాట్లు, ఒక ఆయిల్ ఇంజన్ మంజూరి ఇచ్చారు.

2028 పశువులకు చికిత్సచేయబడినది. 18789 పశువులకు ఇనాక్యులేషన్ చేయబడినవి. మూడు ముర్రగేదెలు డిపార్టుమెంటువారు పప్పయి చేశారు.

మంచినీటి పథకముక్రింద తొమ్మిది బావులు మరమ్మతుచేయబడినవి. ఇంకా పదమూడు బావులు మరమ్మతులో యున్నవి. 517 గ. మురికాలువలు కట్టబడినవి. ప్రాథమిక ఆరోగ్య చికిత్సాలయము నిర్మించుటకు పూనుకోబడినది.

ప్రాథమిక నిర్బంధ విద్యాపథకము తయారుచేసి ప్రభుత్వమునకు పంపబడినది. ఆరు ప్రాథమిక పాఠశాలలు ఈ సంవత్సరము ప్రారంభించబడినవి. నిర్బంధ విద్యావిషయముగ్రామములో ప్రచారము చేయుటకు పూనుకొన్నాడు.

7 వ యోజన పాఠశాలలు ప్రారంభించారు. 50 మంది గ్రామసేవకులకు సహకార సంఘ, వ్యవసాయ సంచాయతీలు, పశుపోషణలో తర్ఫీదు యివ్వబడినది.

పదమూడు యువజన క్లబ్బులు, నాల్గుబైర్రీలు, 8 పార్కులు ఏర్పాటు చేయబడినవి.

8 ఫర్లాంగుల కర్రారోడ్డు, 1 9ఫర్లాంగుల పాత రోడ్డు మరమ్మతు చేయబడినది. ఒక కుటుంబనియంత్రణ కేంద్రం ప్రారంభించగా ఇందులో 24 మంది స్త్రీలు చేరుగు పొందారు. యీ పథకముపై 6 వేలు మంజూరు చేయబడినది. దంపుడుబియ్యపు పథకం క్రింద ఆంధ్ర ప్రదేశ్ ఖాదీ బోర్డు రూ. 4200 ఖర్చుతో సహకార సంఘం ఏర్పాటుచేసింది. ఆంధ్ర ప్రదేశ్ ఖాదీ బోర్డు మరో రూ. 80150 మంజూరి ఇచ్చింది. ఒక గణేష్‌గూడు అండ్ ఖాండ్సారి ఫ్యాక్టరీ రామారెడ్డి గ్రామములో ఏర్పాటు చేయబడినది. రామారెడ్డిలో రూరల్ ఇండస్ట్రీస్ ఎస్టేట్ ఏర్పాటు చేయుటకై కేంద్ర ప్రభుత్వ చిన్న పరిశ్రమల డైరెక్టర్‌కు సూచించటం జరిగింది.

9 వ్యవసాయ క్రెడిట్ సహకార సంఘాలకు 177660 రూ. పంచబడినవి.

ఈ బ్లాక్ ఏప్రిల్ 1,60 వ ఒకటవ తరగతి బ్లాకుగా మారినది. ప్రస్తుతము ఈ సంవత్సరములో రెండవ తరగతి జిల్లా బ్లాకులలో ఎంపిక జరిగినది. బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ శ్రీరంగదాసు మరియు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ రాజారెడ్డి గారలు అభివృద్ధి కార్యక్రమాలలో అతి శ్రద్ధతో పనిచేయుచున్నారని భావించబడుచున్నది.

—

కరీంనగర్ తాలూకా గంగపుత్ర సంఘ నూతన కార్యవర్గం

కరీంనగర్, జులై 7

కరీంనగర్ (జిల్లా) తాలూకా గంగాపుత్ర సంఘ సభ్యులు యీనెల 2వ శ్రీ చింగీతం హనుమంతు అధ్యక్షతన సమావేశమై యీ క్రింది వారితో కూడిన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. సమావేశానికి పరిసర గ్రామాలకు చెందిన గంగపుత్రులు హాజరైనారు.

అధ్యక్షులు శ్రీ దీటి రాజనర్సయ్య (కరీంనగరం), ఉపాధ్యక్షులు శ్రీ మాకు రాజన్న (కరీంనగరం), కార్యదర్శి శ్రీ చింగీతం హనుమంత్ (కొప్పదండి), సహాయ కార్యదర్శి శ్రీ గడుపు నర్సయ్య, కోశాధికారి శ్రీ వాగుల నర్సయ్య. సభ్యులు: శ్రీ పెంటం రాజమల్లయ్య ముద్దు మాడిక్యం, శ్రీ వాగుల యెల్లయ్య యెల్ గందల, శ్రీ వాగుల ధర్మపురి నగునూరు, శ్రీ నరుల పోచయ్య కొత్తపెల్లి, శ్రీ వాగుల లింగయ్య వర్కోలు, శ్రీ సంద్రి మల్లయ్య తోటపెల్లి, శ్రీ వాగుల అయిలయ్య వమునూరు, శ్రీ మర్రి రాజయ్య చేర్లుభూతకూరు, శ్రీ రాచకట్ల వెంకటి దాసారం, శ్రీ ఆర్. మల్లయ్య కొప్పరంది.

నగర వార్తలు

నారాయణగూడ మండల్ కాంగ్రెస్ కమిటీ

జూన్ 29 న నారాయణగూడలో జరిగిన మండల్ కాంగ్రెస్ కమిటీలో శ్రీ కె. వి. నరసింహాచార్యులు అధ్యక్షులుగా ఎన్నుకోబడినారు.

మండల్ కమిటీ ఉపాధ్యక్షులుగా శ్రీ పి. సత్యయ్య, కార్యదర్శిగా శ్రీ జి. అర్జున్‌కుమార్, కోశాధికారిగా శ్రీమతి విజయలక్ష్మి, మరో 5 గురు సభ్యులుగా సైనమావేశంలోనే ఎన్నుకోబడినారు. ఈ ఎన్నికలు సర్దార్ చమన్‌సింగ్ పర్యవేక్షణలో నిర్వహింపబడినవి.

ఎక్సైజు కంట్రాక్టర్ల ఉద్యోగుల సమావేశం

ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ కంట్రాక్టర్ల ఉద్యోగుల సంఘ సర్వసభ్య సమావేశం జూలై 5 వ జరిగింది. హైదరాబాదు నగరంలో ఎక్సైజు కంట్రాక్టులను సహకార సంఘాలకు తేలాయించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించుటకు యీ సమావేశం తీర్మానించింది. ఈ ఉద్యోగులకు ఒక వేతన నిర్ణాయక సంఘాన్ని నియమించాలని కూడ సమావేశం కోరింది.

అతర్వాత జరిగిన పంస్థాగత ఎన్నికలలో శ్రీ జి. వెంకటస్వామి అధ్యక్షులుగాను, శ్రీ బుచ్చయ్య కార్యదర్శిగాను ఎన్నుకోబడినారు.

శ్రీ మహేందర్ మృతికి సానుభూతి ప్రకటనలు

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు, రాజా కందస్వామి ప్రాథమిక పాఠశాల పాలకవర్గ అధ్యక్షులు శ్రీ మహేందర్‌జీ మృతికి సంతాపం తెలుపుతూ సంస్థ పాలక వర్గం నివాళి సంయుక్తంగా సానుభూతిని ప్రకటించారు. ఈ సందర్భములో జరిగిన సభలో సంస్థ పాలక వర్గ ఉపాధ్యక్షులు శ్రీ డి. వెంకటేశం, ప్రధానోపాధ్యాయుడు శ్రీ యం. సత్యనారాయణ శ్రీ మహేందర్‌జీ సంస్థకు చేసిన సేవను పేర్కొంటూ ఆయన కోహోల్లు అర్పించారు.

స్థానికమున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన అత్యాయి కమిటీ, ఆరోగ్య కమిటీల సభ్యులు నిన్న సమావేశమై, శ్రీ మహేందర్‌జీ (కార్పొరేటర్) మృతికి సంతాపం తెలుపుతూ సానుభూతి ప్రకటించారు.

సవయువక మండల్ సభ్యులు శ్రీ ఎస్. శ్రీరాములు అధ్యక్షతన సమావేశమైన కార్పొరేషన్ సభ్యులు శ్రీ మహేందర్‌జీ మృతికి సంతాపం తెలుపుతూ సానుభూతి ప్రకటించారు.

గన్‌ఫౌండ్రీలోని రఘువీర్‌మల్ ధర్మాసుపత్రిలోని కాంపౌండర్ ఎం. రిఛర్డు మృతికి విచారిస్తూ మండల్ సభ్యులు మరో సానుభూతి తీర్మానం చేశారు.

ఐ.ఎన్.టి.యు.సి. స్థానికశాఖ వార్షిక సమావేశం

ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ హైదరాబాదు శాఖ వార్షిక సమావేశము యీనెల 9 వ తేదీ ఉదయం వారాయణగూడాలోని వై. యం. సి. ఏ. హాలులో రాష్ట్రశాఖ అధ్యక్షులు శ్రీ జి. సంజీవరెడ్డి అధ్యక్షతన జరుగుతుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, ఆర్థిక, కార్మిక శాఖల మంత్రులు శ్రీయుతులు కామ్రేడ్ బ్రహ్మానందరెడ్డి, ఎన్. రామచంద్రారెడ్డి, శ్రీ కె. వి. నరసింగరావు సమావేశములో జరిగే చర్చలందు పాల్గొంటారు. తర్వాత సంస్థ నూతన కార్యవర్గ ఎన్నికలు జరుగుతాయి.

—

మాజీ సైనికులకు ఉద్యోగాలు

హైదరాబాద్, జులై 7

ప్రైవేటు లేదా ప్రభుత్వశాఖలలో పర్మనెంటు ఖాళీలన్నింటికి కూడా ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీల ద్వారానే అభ్యర్థులను రిక్రూట్ చేయడం జరుగుతుంది కాబట్టి హైదరాబాదు జిల్లాలోనూ అలాగే హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలోను నివసించే మాజీ సైనికులందరూ ఉద్యోగాల నిమిత్తమై, హైదరాబాదులోని ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలో తమ పేరు రిజిస్టరు చేయించి, ఉద్యోగం లభించే పర్యంతం రిజిస్ట్రేషను రెన్యూ చేయిస్తూ ఉండవలెనని హైదరాబాదు జిల్లా సైనికులు, వారికులు, వైమానికుల బోర్డు కార్యదర్శి తెలియజేస్తున్నారు.

—

దక్షిణ కెనరా జిల్లాలో 6 మరణాలు

మంగ్లూర్ జులై 7

దక్షిణ కెనరా జిల్లాలో అతి వర్షాలు, తుఫాను వాతావరణంవల్ల జరుగుతు మరణించారు. ఇందులో నాలుగు మరణాలు నీటిలో మునుగుటవల్లను రెండు ఇండ్లు కూలిపడుట వల్లను జరిగినవి.

నాగులవంచ రైల్వే స్టేషన్ స్థితిగతులు

(మా. వి.)

హైదరాబాద్, జులై 7

ఖమ్మంమెట్టు, మధిరస్టేషన్ల మధ్య ఈ స్టేషన్ 25 సంవత్సరముల క్రింద స్థాపింపబడ్డది. అది ఏమిదురదృష్టమో గాని అది అప్పటినుండి ఇప్పటివరకు ఫ్లాగ్‌స్టేషనే. రైలును ఆపి వందలాది ప్రయాణికులను ఎక్కించుకొనుట, తరువాతి స్టేషన్‌లో డబ్బు వసూలు చేయుట జరుగుచున్నది. కనుక ఆర్థికంగా దీనివల్ల ప్రభుత్వానికి లాభంగానే ఉన్నదిగాని, నిలువనీడ లేక ప్రజలు మాత్రము అల్లాడిపోవుచున్నారు. దీని తరువాత సమీపంలో పర్వత్ మోటమర్రి, తొంతలగోపారం స్టేషన్లకు సాంతభవనాలు కట్టబడ్డవి. వాటినిబట్టి తగిన సౌకర్యములు కూడ అచ్చట సమకూర్చబడు చున్నవి సమీప గ్రామములగు పాతర్లపాడు, నాగులవంచల ప్రజలు అవసరమగుచో ధనసహాయము చేయుటకు వాగ్దానము చేసినమా రైల్వే వారు తగు శ్రద్ధ చూపలేదు కొన్నిపండ్లక్రిందట భవనం ఆరంభించివదిలివేసినారు ప్రజలు ఒత్తిడిచేయగా, తెలవాదనుండి రోళ్ల కల్లు వరకు డబల్ లైనువేయా నుద్దేశము ఉన్నది కనుక స్టేషన్ భవన నిర్మాణము ఆలోచనలో నున్నదని అధికారులు సూచించారు. దీని అర్థం బోధపడుటలేదు. డబుల్ లైన్ అన్ని స్టేషన్లకు వర్తించునుగాని, దానిప్రభావము నాగులవంచమీదనే పడనవసరములేదు. అదేరైలు వాడున్నా. అవసరములు దృష్ట్యా వే స్టేషన్‌ను నిర్మించవచ్చునుగదా? ప్రస్తుతము దీనిని కంట్రాక్టు స్టేషన్‌గా చేయదలచినట్లు తెలుస్తున్నది దీనివల్ల ప్రజల ఇబ్బందులు తమదించునేగాని, రైల్వేశాఖకు ఏమాత్రమూలాభములకలుగదు. కనుక నాగులవంచ రైల్వేస్టేషన్ భవననిర్మాణమును వెంటనే చేపట్టవలెనని ప్రజలు కోరుచున్నారు.

—

= హైదరాబాద్ వాతావరణం =
మెర్చంట్ కల్వ సూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412
హైదరాబాద్, జులై 8
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్లు బియ్యం	57-50 62-00
గుజ్జలు ,,	62 00 64-00
నెం 19 సెంబర్లు	57-00 62-00
దొడ్డు బియ్యం	55-00 57-50
గర్కలు	54-00 55-00
వానకరాంలు	61-00 69-00
బంగారుతీగెలు	64-00 66.50
గొట్టెబియ్యం	52-00 59.00
24 సెంబర్లు	64-00 66.50
ఎస్. కె. కె. బియ్యం	64-00 66.00
కొత్తసాంబర్లు	67-00 75-00
పాతసాంబర్లు	69-00 77-00
కుసుమబియ్యం	60-00 62-50
వచ్చలొన్నలు	82-00 84-00
చట్టిలొన్నలు	88-00 87-50
తెల్లలొన్నలు	88-00 40-50
వసువు	122-00 125-0
కందులు పెద్దవి	42-00 44-00
కందులు చిన్నవి	87-00 89-00
మినుములు	55.00 59.50
సెనగలు	44.00 47.50
పెసలు	58-00 61-00
పులవలు	86-00 88-50
తెల్లం	24-00 44-00
మిరపకాయలు	70-00 185-00
చింతపండు	65-00 90-00
పుల్లిగడ్డ	19.00 22-00
మెల్లిగడ్డ	45-00 65-00
తెల్ల నువ్వులు	130-00 150-00
ఆముదాలు	69-00 69-50
ధనియాలు	84 00 90-00
కుసుమలు	52-00 58-00
యిలాతివల్కు పెద్దది	120-00 128-00
యిలాతివల్కు నం॥8	88-00 91-00
బన్‌సిగోధుమలు	58-00 62-00
శర్బతి గోధుమలు	48-00 58-00
పత్తిగింజలు	82-00 87-00
కందిపప్పు	53-00 59-00
కందిపప్పు చిన్నది	52-00 54-00
సెనగపప్పు	49-00 55-00
మినుపపప్పు	74-00 73.00

రేపటి నిత్య వర్తకం
9-7-61 ఆదివారము
ఉ॥ 10-0 గం॥ వేలం
రంగూన్ చెక్కపుడ్ మూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, ఇనుప కమ్మలు, గర్డర్లు, తీన్ షీట్లు, పెద్ద మొత్తములో గల నిర్మాణపు వస్తువులు ఫ్యాన్లు, ఫ్రిజ్, కార్లు, డ్యూటీలు, సైకిళ్ళు అనేక రకముల ఉపయోగకరమైన వస్తువులు.
నేడే తనిఖీ.
కె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్,
ఫోన్: 5111.

పాక్ అధ్యక్షుని యు. ఎస్. ప్రయాణం

అయూబ్ వెంట ఆర్థిక విదేశాంగ మంత్రులు గూడా

కరాచి, జులై 7

ప్రెసిడెంటు కెన్నెడీతో సంప్రదింపులు జరుపుటకై నేటి ఉదయం పాక్

పెసరపప్పు	74-00 78-00
వల్కునూనె 10 కిలో	22-50 22-62
కల్నివింత	24-00 24-25
అనుములు	85-00 42-00

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు ప్రాయించినాము గిట్టిన సరుకులు పనవత్తును తెప్పించుకోవచ్చును.

అధ్యక్షులు అయూబ్‌ఖాన్ యునైటెడ్ స్టేట్సు కు 8 రోజుల పర్యటనకై వెళ్ళారు.

అయూబ్‌ఖాన్ వెంట యునైటెడ్ స్టేట్సుకు ఆర్థిక మంత్రి మహ్మద్ షోయాబ్ విదేశాంగమంత్రి మంజూర్ ఖాదిర్ వెళ్ళారు.

పాక్ అధ్యక్షుడు స్వదేశంలోలేని ఈ సమయంలో పాకిస్తాన్ ఆరోగ్య కార్మిక సాంఘిక సంక్షేమ మంత్రి డబ్ల్యు. ఎ. బుర్కి కాత్కాలిక అధ్యక్షునిగా పనిచేస్తారు. యునైటెడ్ స్టేట్సుకు పాకిస్తాన్ అధ్యక్షుడు అధికార పర్యటనలో వెళ్ళడం ఇదే మొదటిసారి.

హైదరాబాద్ పాలిటెక్నిక్
ఖుర్షీద్‌జాహి బారాదరి, పాగంజ్.
హైదరాబాద్ (ఆం-ప్ర)
హైదరాబాద్ పాలిటెక్నిక్‌లో దిగువ పదవులలో నియామకమునకు దరఖాస్తులు 24-7-1961 లోపున దిగువ సంతకము చేసిన వారికి అందునట్లు కోరబడు చున్నవి.
1. హెడ్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ శాఖ (ఒక పదవి)
యోగ్యతలు:- వృత్తిలో 5 సంవత్సరముల అనుభవము. బోధనలో కనీసము రెండు సంవత్సరముల అనుభవము కలిగి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీపొంది యుండవలెను.
వేతనపు స్కేలు: రు. 600-1000.
2. లెక్చరర్లు:- (మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ శాఖలలో ప్రతిదానిలో ఒక పదవి)
యోగ్యతలు:- రెండు సంవత్సరముల వృత్తి అనుభవముతో తగినట్టి ఇంజనీరింగ్ బ్రాంచీలో కనీసము రెండవ తరగతి డిగ్రీ పొందవలెను.
వేతనపు స్కేలు: రు. 350-850
3. అసిస్టెంట్ లెక్చరర్లు:- (సివిల్ అండ్ మెకానికల్ ఇంజనీరింగ్ శాఖలలో ప్రతిదానిలో ఒక పదవి)
యోగ్యతలు:- తగినట్టి ఇంజనీరింగ్ బ్రాంచీలో కనీసము రెండవ తరగతి డిగ్రీపొంది యుండవలెను.
వేతనపు స్కేలు: రు. 280-500
(1, 2, 3 నెంబర్ల పదవుల అభ్యర్థులు అదనపు అనుభవము, బోధనానుభవము కలిగియెడల ప్రాధాన్యము గలదు)
4. వర్క్‌షాప్ సూపరింటెండెంట్:- (ఒక పదవి)
యోగ్యతలు:- 5 సంవత్సరముల వర్క్‌షాప్ అనుభవము కలిగి మెకానికల్ ఇంజనీరింగ్‌లో రెండవ తరగతి డిగ్రీ పొంద వలెను.
వేతనపు స్కేలు: రు. 350-650
5 డిమాన్ స్ట్రేటర్లు:- (సివిల్ అండ్ మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ శాఖలలో ప్రతిదానిలో ఒక పదవి)
యోగ్యతలు:- రెండు సంవత్సరముల వృత్తి అనుభవము కలిగి సంబంధించిన ఇంజనీరింగ్ బ్రాంచీలో డిప్లొమాపొంది యుండవలెను.
వేతనపు స్కేలు: రు. 180-300
6. స్కిల్డ్ వర్కర్లు:- (రెండు పదవులు) మోల్డర్ అండ్ కాయిలర్ మెకానిక్‌లో ప్రతి దానిలో ఒక పదవి.
యోగ్యతలు:- గుర్తింపబడిన సంస్థలో సంబంధించిన వ్యాపారములో 5 సంవత్సరముల ప్రయోగాత్మకానుభవము. సర్టిఫికెట్ పొందిన వారికి ప్రాధాన్యము.
వేతనపు స్కేలు: రు. 50-100
7. లైబ్రేరియన్: (ఒక పదవి)
యోగ్యతలు:- లైబ్రరీ సైన్స్‌లో డిప్లొమా లేక సర్టిఫికెట్ పొంది ఇంటర్ మీడియట్ ప్యాసయి వుండవలెను. ప్రయోగాత్మకానుభవముగల అభ్యర్థులకు ప్రాధాన్యము.
వేతనపు స్కేలు:- రు. 50-120 (పెంచు జీతము గురించి ఆలోచించబడును.)
పై పదవులన్నియు ఖాయమైనవి అయితే ఒక సంవత్సరము ప్రొబేషన్ వుండును. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రేట్ల ప్రకారము కరువు భృతి వుండును. ఖాయమైన తరువాత ప్రావిడెంట్ ఫండ్ గలదు.
దరఖాస్తుదారులు తమ దరఖాస్తులవెంట సర్టిఫికెట్లు రుజువు పరచు కాపీలు మరియు సెర్టిఫికేట్లు అతపరుచ వలెను.
ఎన్నికయిన అభ్యర్థులు స్టాఫ్ సెలక్షన్ కమిటీ ముందు తమ స్వంత ఖర్చులపై ఇంటర్వ్యూకు హాజరు కావలెను.
ప్రిన్సిపాల్.

హైదరాబాద్ ఏజన్సీస్ ప్రయివేటు లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: 6-3-656, సోమాజీగూడ
హైదరాబాద్ (ఆం-ప్ర) తే. 5-7-1961
1956 కంపెనీ చట్టపు 412 సెక్షన్ ప్రకారము
ప్రకటన
శ్రీమతి సుశీలాదేవి విల్లాచే నిర్వహింపబడుచున్న 300 మరియు 400 సమానమైన కంపెనీ షేరులను శ్రీ ఎల్. ఎన్. విల్లా మరియు శ్రీమతి సుమంగళ విల్లాలకు మార్పుచేయుట కొరకు కేంద్ర ప్రభుత్వా మోదమునకై 1956 కంపెనీల చట్టపు 346 సెక్షన్‌లో కోరబడిన ప్రకారము కేంద్ర ప్రభుత్వమునకు కంపెనీచే దరఖాస్తు తయారు చేయబడుచున్నదని యీ కంపెనీ మరియు మేనేజ్డ్ కంపెనీల సభ్యులకు ఇందుమూలమున తెలుపనైనది.
హైదరాబాద్ ఏజన్సీస్ ప్రయివేట్ లిమిటెడ్.
పి. ఎల్. భండారి
కార్యదర్శి.

ఇంపైన 4 వ సంయుక్త వారము!
భరణీవారి
బాటసారి
నిర్మాత, దర్శకుడు: పి. రామకృష్ణ
తా: భానుమతి, వాగేశ్వరరావు, జానకి.
కమల్ రాజేశ్వర్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00 మరియు 9-30.
శ్రీనివాస్— వరంగల్.
—నవయుగ.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publicatoni Ld at the Golkonda Printing Press, Hyderabad